జానపదులు తాత్వికగేయాలను పాడుకొంటారు. తల్లక్రిందులుగా పెరిగేది మఱ్ఱివృక్షంగా చెప్పుకోవచ్చు. ఎద్దుల నందిరెడ్డి తిమ్మమ్మ మఱ్ఱిని
"గూటి బయలువాపంట భూములాపాదుకున్నదండి
అల్లిబిల్లిగా వల్లుకొన్న వనదేవత వృక్షంబు
కోటివూడలా కల్పవల్లిరా తిమ్మమాంబ మఱ్ఱి"[43] అని వర్ణించాడు.

కర్నూలు జిల్లాలో వాల్మీకికి సంబంధించిన ఒక కథ ప్రచారంలోవుంది. ఆకథలో మఱ్ఱిప్రస్తావన కనిపిస్తుంది. వాల్మీకి బోయవాడు. ఇతడు కిరాతకంగా జంతువుల్ని పక్షుల్ని వేటాడతావుంటాడు. ఒకరోజు నారద మహర్షి ప్రత్యక్షమయ్యాడు. ఏమయ్యా నీవుచేసే పాపాల వల్ల కలిగే మంచిచెడులు

నీకేగాని నీభార్య పిల్లలకు సంక్రమించవు, అంచేత నీవు హింసా ప్రవృత్తిని మాని మంచిపని చెయ్యవచ్చు కదా! అంటే నాదృష్టిని మంచివైపు మరల్చలేనన్నాడు. అప్పుడు నారద మహర్షి ఒక మఱ్ఱిచెట్టు చూపించి ఆమఱ్ఱి ఈమఱ్ఱి అంటూవుండు అని వెళ్ళిపోయాడు. ఆమఱ్ఱి ఈమఱ్ఱి నిలపకుండా అంటూవుంటే అది రామనామ స్మరణగా మారి వాల్మీకి నోటినుంచి రామాయణం వెలువడిందట అని అంటారు. ఒక బాటసారి మఱ్ఱిచెట్టుకింద పడుకొని హా! ఏమివింత, అంతగద్దుతీగకు అంతపెద్ద గుమ్మడికాయ ఇంతపెద్ద మఱ్ఱికి ఇంత చిన్న మఱ్ఱిపండు అని అనుకొంటు నిదుర పోయాడు. గాలికి రాలిన మఱ్ఱిపండు తలమీద పడింది. అప్పుడు మేలుకొని 'అయ్యో నాతలమీద గుమ్మడిపడివుంటే తలపగిలి వుండేది, భగవత్సృష్టి చాలా గొప్పది గదా!' అంటు లేచి వెళ్ళిపోయాడు.

నేటి సమాజంలో బలవంతుడు చిన్నచిన్న నాయకుల్ని ఎదగనీయడు. అలాగే మఱ్ఱిచెట్టుకింద ఏమొక్కలు పైకిరావు, దాని నీడలో ఏచెట్లు పెరగవు. మనిషి తన అభివృద్ధి కోసం యితరుల్ని వాడు కొంటారు. వృక్షాలు మాత్రం ఇతరులకు సాయపడతాయి.

మఱ్ఱికి సంబంధించిన సామెతలు కూడ ఉన్నాయి. మఱ్ఱి చెట్టు కింద మొక్కలు మొలవవు. అయ్యకింద ఎవరు ముందుకు రారు. మఱ్ఱిచెట్టుకింద మఱ్ఱి, రాగిచెట్టుకింద రాగి మొలవవు, మఱ్ఱిచెట్టుమీద పిశాచిలాగ అనేవి తెలుగు సామెతలు. పాలున్నా బాలింతను కాను, జటలున్నా జటధారినికాను (మఱ్ఱిమాను) మాటు మఱిగిన వేళమఱ్ఱిమాను నిదరోతుంది (హృదయం), అనే పొడుపుకథలు కూడా మఱ్ఱికి సంబంధించినవే. ఆలుం వేలుం పల్లుక్కురిది, నాలుం ఇరండుం చొల్లుక్కురిది. ఆల్పోల్ తషైత్తు అరసుపోల్ వాళ్గి అనేవి తమిళ సామెతలు. అంటే మఱ్ఱి, తుమ్మ, పంటికి బలం, నాలుగు (నాలడియార్) రెండు (తిరుక్కురళ్) మాటకు భలం. మఱ్ఱివలె వ్యాపించి రావివలె జీవిస్తుంది అని అర్థం.

ఒకనాటి సమాజపు తీరుతెన్నులు తెలుసుకోవాలను కొన్నప్పుడు వ్యక్తుల పేర్లు కు, గ్రామనామాలకు, ఉన్న సంబంధాన్ని తెలుసుకోవలసి

వుంటుంది. మఱ్ఱి ఇంటిపేరుగా గలిగినవారు, మఱ్ఱిచెన్నారెడ్డి. పిల్లలమఱ్ఱి పినవీర భద్రుడు, మఱ్ఱితో కొన్ని గ్రామాల పేర్లు కనిపిస్తాయి. ముచ్చుమఱ్ఱి (కర్నూలు జిల్లా) చాగలమఱ్ఱి (కడప జిల్లా), యాదమఱ్ఱి, మఱ్ఱిమాకులపల్లి, మఱ్ఱిగుంట (చిత్తూరు జిల్లా) మఱ్ఱివాడ (కృష్ణా జిల్లా) వటంతో సిద్ధవటం (కడప జిల్లా) అనే వూరిపేర్లు కనిపిస్తాయి. అలాగే తిరుపతిలో మఱ్ఱిమాను సందువుంది.

మఱ్ఱికి సంబంధించిన నమ్మకాలు వున్నాయి. వటవృక్షం విష్ణు సంబంధి కాబట్టి వైష్ణవులు మఱ్ఱివిస్తరిలో తినరు. ఎవరైనా చనిపోయినప్పుడు, వారి జ్ఞాపకార్థంగా మఱ్ఱి చెట్టును పెంచడంకద్దు. తిమ్మమ్మ మఱ్ఱిమాను ఆవిధంగా పెట్టిందే అని అంటారు. సంతానం కోసం వటవృక్షాన్ని పూజించే సంప్రదాయం అనంతపురం జిల్లాలో కనిపిస్తుంది. చిత్తూరు జిల్లాలో వటవృక్షం దగ్గర మునీశ్వరునికి పూజలు చేస్తారు. జ్యేష్ఠ అమావాస్య నాడు వటవృక్ష పూజ చేస్తారు. ఆ పూజల్ని వట సావిత్రీ వ్రతమంటారు. గయాక్షేత్రంలోని వటవృక్షం కింద శ్రాద్ధ కర్మలు నిర్వర్తిస్తే, పితృదేవతలకు సంతోషం కలుగుతుందట. ఎల్లోరా గుహల్లో ఇంద్రుడు వటవృక్షం కింద ఐరావతంపై కూర్చున్నట్లు ఒక శిల్పం వుందట.

వటవృక్షం-మరి కొన్ని విశేషాలు: వాల్మీకి కాలం నాటికే ఆర్యహిందువుల్లో వైద్యవిద్య పరిణితి పొందింది అని చెప్పవచ్చు. రామాయణం యుద్ధకాండలో (102 22, 23)విశల్య కరణి, సువర్ణకరణి, సంధానకరణి, సంజీవకరణి అనే నాలుగు విధాల ఔషధాల ప్రస్తావన స్పష్టమవుతుంది. హిమవత్పర్వత ప్రాంతమంతా ఔషధాలకు జన్మ స్థానంగా ప్రసిద్ధి. వృక్షాలలో మఱ్ఱికిఅనేక రకాల వ్యాధుల్ని శాంతింపజేసే ఔషధగుణం వున్నట్లు స్పష్టమవుతుంది.

మఱ్ఱివృక్షాన్ని తమిళంలో ఆలమరం, కన్నడంలో ఆలదమర, హిందీలో బఢ్ వడ్, ఆంగ్లంలో బనియన్ అని అంటారు. మఱ్ఱి చెక్క, పాలు, చిగురు, ఆకులు, పండ్లు, ఊడలు, విస్తరి, నీడ అంటే ప్రతిదీ ఔషధ ప్రధానమైందని శ్రీయఱ్ఱా సుబ్బారాయుడు వివరించాడు.[44]

మఱ్ఱిచెక్క కషాయం, లేక చూర్ణం తీసికొంటే అజీర్ణం, జ్వరాతిసారం, ఉబ్బుపోతుంది. బలంకలుగుతుంది. అతిమూత్ర జాడ్యం తగ్గుతుంది. మఱ్ఱిచెక్క గంధం సేవిస్తే కాయసిద్ధి, ఆయుర్వృద్ధి కలుగుతుంది. మఱ్ఱిపాలుతో పుక్కలిస్తే నోటిపూత పోతుంది. లోనికి మింగితే వీర్యపుష్టి కలిగి కుష్టురోగం పోతుంది. అరటిపండు సగాన్ని తీసికొని వేలితో రంధ్రంచేసి దానిపైకి మఱ్ఱిపాలు నింపి పదిపదిహేనురోజులు ఉదయం పూట సేవిస్తే సెగరోగాలు నిర్మూలిస్తాయి. కాళ్లపగుళ్లుకు, వ్రణాలకు పూస్తే పురుగులు చనిపోతాయి.

మఱ్ఱి చిగుళ్లతో వ్రణాలు, నోటిపూత, సమస్త విసర్పుల్ని పోగొట్టవచ్చు. మఱ్ఱిఆకుల కషాయం, రసం వల్ల విరేచనాలు, రక్తపైత్యం తగ్గుతాయి. మఱ్ఱి విత్తులు తీసికొంటే మేహశాంతి, వీర్యపుష్టి, బలం కలుగుతుంది. ఎండించిన పండ్ల చూర్ణం, అతిమధుర చూర్ణం ఈరెండింటిని సమానంగా పంచదార కలిపిలోనికి తీసుకొంటే రక్తవమనం తగ్గుతుంది. మఱ్ఱి ఊడల రసంలేక చూర్ణం స్వీకరిస్తే పైత్యాన్ని తగ్గిస్తుంది. క్రిమి కుసుమ రోగాల్ని పోగోడుతుంది. మఱ్ఱి ఊడలతో పళ్ళుతోమితే దంత రోగాలు పోతాయి. మఱ్ఱివిస్తరిలో తినడం వల్ల పైత్యం తగ్గి, వ్రణాలు, అతిసారం, గ్రహణి, కుసుమరోగాలు తగ్గుతాయి. చలువగలిగి దంతాలకు బలం వస్తుంది. మఱ్రినీడ ఎండ, వడ బాధలను తగ్గించి చలువనిస్తుంది. మేహపైత్యాల్ని అణచి రక్తాన్ని శుభ్రపరుస్తుంది.

దేశ విదేశాల్లో వటవృక్షాలు: భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఎన్నో మఱ్ఱి వృక్షాలు కనిపిస్తాయి. వాటిలో ముఖ్యమైన వాటిని గురించి పరిశీలిద్దాం. ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్ లోని గోపీపూర్ లో ఒక ఎకరం విస్తీర్ణం కలిగిన మఱ్ఱిచెట్టు; అలానే కంతల్ అనే గ్రామంలో మూడు ఎకరాలమేర వ్యాపించివున్న మఱ్ఱిచెట్టు, కలకత్తాకు సమీపంలోని శిబిపూర్ బోటానికల్ గార్డన్స్ లో రెండుఎకరాలు వ్యాపించిన మఱ్ఱి, మధ్యప్రదేశ్ బర్చియోమి దగ్గర, రెండున్నర ఎకరాల విస్తీర్ణం వ్యాపించివున్న మఱ్ఱి వృక్షాలు వున్నాయి.

దక్షిణాది రాష్ట్రాలైన బెంగుళూరుకు సుమారు ముప్పై కిలోమీటర్ల దూరంలో "రామనహళ్ళిలో" ఒక పెద్ద మఱ్ఱి చెట్టు వుంది. మదరాసు రాష్ట్రం

అడయార్‌లో రెండు ఎకరాలు వ్యాపించిన మఱ్ఱి వృక్షం కనిపిస్తుంది. ఇది ప్రపంచంలో మూడవ మహావృక్షంగా పేర్కొనబడివుంది. ఆంధ్రరాష్ట్రం మహబూబ్ నగర్ దగ్గర "పిల్లమఱ్ఱి" అనే వటవృక్షం రెండువందల సంవత్సరాల నాటిది. ఇది రెండు ఎకరాలమేర వ్యాపించివుంది. చిత్తూరు జిల్లాలో రాయల పేటవద్ద, అన్నెమ్మగారిపల్లె వద్ద రెండు మఱ్ఱి చెట్లు వున్నాయి.

అనంతపురం జిల్లా, కదిరితాలుకా, గూటిబయలులోని తిమ్మమ్మ మఱ్ఱిమాను విస్తారమైంది, అతి ప్రాచీనమైంది. సుమారు అయిదు ఎకరాల విస్తీర్ణం కలిగివుంది. ఇది ఇంచుమించు అయిదువందల సంవత్సరాలనాటిదిగా చెప్పవచ్చు. తిమ్మమ్మ మఱ్ఱిమాను విశ్వమహావృక్షంగా గిన్నిస్ బుక్ఆఫ్ వరల్డు రికార్డ్సులో 1988 సంవత్సరంలో నమోదైంది.

శాంతిగోవిందన్ "One of the largest known Banyan trees in Sri Lanka. It has 350 large trunks, and about 3,000 smaller ones. This one single tree resembles a small forest in itself, and it has impossible to tell which was the originaltrunk, and the tree in still growing. The eity of Fuzhoue in China became known as the city of Banyan trees more than 900 years ago".[45] అవి వివిధ దేశాలలోని మఱ్ఱిమానుల ఉనికిని పేర్కొన్నారు. అమెరికాలో అమెజాన్ నదీతీరంలో చాల పెద్ద మఱ్ఱి వృక్షం వుందంటారు. ప్రాచీనత్వాన్ని బట్టి, సాహిత్య ప్రసిద్ధినిబట్టి, వటవృక్షానికి ప్రత్యేక గౌరవస్థానం వున్నట్లు తెలుస్తుంది.

REFERENCES

1. గురుబాల ప్రబోధిక, వనౌషధి వర్గం, సంస్కృతాంధ్ర వ్యాఖ్యానం, శ్రీజయలక్ష్మి పబ్లికేషన్సు, హైదరాబాదు, సం. 1996.
2 Telugu - English Dictionary, Asian Educational Services, NewDelhi - 1980
3. తెలుగు పర్యాయ పద నిఘంటువు, సత్యశ్రీప్రచురణలు, తిరుపతి, జూన్, 1990

4. విద్యార్థి కల్పతరువు, వేంకట్రామ అండ్ కో, విజయవాడ, హైదరాబాద్, మద్రాసు, 1964.

5. Vedic Index of Names and Subjects, Vol - I, Page No. 462, Motilal Banarsidass, Delhi - 1982.

6. ఋగ్వేదం మండలం 1, అష్టకం 2, అధ్యాయం 3, సూక్తం 164.

7. యజుస్సంహిత 7-4-12-6

8. యజుస్సంహిత 3-4-8-4

9. తైత్తిరీయ సంహిత 7-4-12-1

10. మైత్రాయణీయ సంహిత 4-4-2

11. A Concordance to the Principal Upanisads and Bhagavadgita, Motilal, Delhi - 1971.

12. శ్రీమద్రామాయణము అయోధ్యకాండ 55 23, తాత్పర్య కర్త శ్రీమాన్ చలమచర్ల వేంకటశేషాచార్యులు, శ్రీజయలక్ష్మి పబ్లికేషన్సు, హైదరాబాదు.

13. శ్రీమద్రామాయణము అయోధ్యకాండ 55 7, తాత్పర్య కర్త శ్రీమాన్ చలమచర్ల వేంకటశేషాచార్యులు, శ్రీజయలక్ష్మి పబ్లికేషన్సు, హైదరాబాదు.

14. "నమస్తేZస్తు మహావృక్ష! పారయేన్మే పతిర్వ్రతమ్
కౌసల్యాంచైవ పశ్యేయం సుమిత్రాంచయశస్వినీమ్"55-25

15. శ్రీమద్రామాయణము అరణ్యకాండ 14-22, తాత్పర్య కర్త శ్రీమాన్ చలమచర్ల వేంకటశేషాచార్యులు, శ్రీజయలక్ష్మి పబ్లికేషన్సు, హైదరాబాదు,1984.

16. "తతః స్థలముపారుహ్య పర్వతస్యావిదూరతః
ఖ్యాతః పంచవటీత్యేవ నిత్యపుష్పితకాననః" 14-23

17. "తత్రాపశ్యత్సమే ఘాభంన్యగ్రోధ మృషిభిర్వృతమ్
సమంతాద్వస్యతాశ్శాఖాశ్శతయోజన మాయతాః
తం మహర్షి గణైర్జుష్టం సువర్ణకృతలక్షణమ్
నామ్నాసుభద్రం న్యగ్రోధం దదర్శ ధనుజానుజః" (35-27, 36)

18. మహాకవి సంప్రదాయ భూమిక కల్పవృక్షం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి, మార్చి, 2001

19. శ్రీకృష్ణకర్ణామృతము, వ్యాఖ్యాత మల్లంపల్లి శరభయ్య, శ్రీరప, శ్రీకృష్ణదేవరాయ రసజ్ఞ సమాఖ్య, బెంగుళూరు.

20. Complete works of Sri Sankaracharya, Vol-I. Stotras, page.96, Samata books, Madras - 1981.

21. శ్రీమదాంధ్ర మహాభారతము, ఆదిపర్వము ద్వితీయాశ్వాసము 71.

22. శ్రీమదాంధ్ర మహాభారతము, ఆదిపర్వము ద్వితీయాశ్వాసము, వచనము 73

23. శ్రీమదాంధ్ర మహాభారతము అరణ్యపర్వము, ద్వితీయాశ్వాసము, వచనము 317

24. శ్రీమదాంధ్ర మహాభారతము అరణ్యపర్వము, షష్ఠాశ్వాసము, వచనము 403.

25. "పొదల తఱచున జొంపమై పొడవు బఱవు
గలిగి వట్రువ దనమున జెలువు మిగిలి
యున్న వటభూరుహముగనియుల్లమచట
నిలువగోరివ నాగ్రమాని నీడజేరి" - 476

26. శ్రీమదాంధ్ర మహాభారతము, శాంతి పర్వము, తృతీయాశ్వాసము, వచనము-478.

27. శ్రీమదాంధ్ర భాగవతము, అష్టమస్కంధము పద్యము-42

28. హరిశ్చంద్రోపాఖ్యానము, ద్విపదకావ్యము ద్వితీయ భాగము, పుట-258, వేమూరు వేంకట కృష్ణమశెట్టి అండ్ సన్స్ చే ప్రకటితము, 1911

29. హరిశ్చంద్రోపాఖ్యానము, ద్విపద కావ్యము ద్వితీయ భాగము, పుట 260, వేమూరు వేంకట కృష్ణమశెట్టి అండ్ సన్స్ చే ప్రకటితము, 1911

30. జైమిని భారతము, అశ్వమేధ పర్వము పీఠిక, పద్యము 22, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారిచే ప్రకటితము, చెన్నపురి, 1924.

31. ఆముక్తమాల్యద, ఆశ్వాసము-6, మాలదాసరి కథ-15.

32. శ్రీకాళహస్తి మాహాత్మ్యము, తృతీయాశ్వాసము, పద్యము 198. లఘుటీకా కర్త బులుసు వేంకటరమణయ్య, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి, 1966.

33. శ్రీకాళహస్తి మాహాత్మ్యము, తృతీయాశ్వాసము, వచనము-199. లఘుటీకాకర్త బులుసు వేంకటరమణయ్య, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి, 1966.

34. హంసవింశతి, ఆశ్వాసము-2, పద్యము-117, 118 జి .గురుమూర్తి గారిచే ప్రకటితము, శృంగార కావ్య గ్రంథమండలి ప్రబంధ పరంపర-4, కార్తీకం-1935.

35. వేమన పద్యాలు, సి.పి.బ్రౌన్ 1839 నాటి సంకలనం, పద్యం 67, యోగివేమన తెలుగు విజ్ఞాన కేంద్రం, ఎండోమెంట్స్ కమీషనర్ కార్యాలయం, తిలక్ రోడ్, హైదరాబాదు 500001, జూలై, 1980.

36. భాస్కర శతకము, టీకాతాత్పర్య సహితము, కేతవరపు వేంకటశాస్త్రిచే పరిశోధితము, పుట- 85, సం. 1910.

37. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలు, సంపుటము-11, కీర్తన-170, తి.తి.దే. ప్రచురణ, తిరుపతి.

38. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలు, సంపుటము-5, కీర్తన-303, తి.తి.దే.ప్రచురణ, తిరుపతి.

39. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలు, సంపుటము -3, కీర్తన-288, తి.తి.దే.ప్రచురణ, తిరుపతి.

40. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలు, సంపుటము-11, కీర్తన-262, తి.తి.దే.ప్రచురణ, తిరుపతి.

41. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలు, సంపుటము-4, కీర్తన-342, తి.తి.దే.ప్రచురణ, తిరుపతి.

42. వైతాళికులు, సంకలితము, ముద్దుకృష్ణ, బెజవాడ, సంక్రాంతి, 1935.

43. తిమ్మమ్మ బుర్రకథ, రఘునాథ విష్ణుమూర్తి బ్రదర్స్, గూటిబయలు గ్రామం, కదిరి తాలూకా, అనంతపురం జిల్లా, 1992.

44. వస్తుగుణ దీపిక, A.B.S. Publishers, Main Road, Rajahmundry, 1984.

45. The Tree That Walks, The Hindu, 13.10.2001

*****

గోరస వీరభద్రాచార్యులు

వాస్తుశాస్త్రం - వైజ్ఞానిక విలువలు,

దిశలు - సూర్య కిరణాల ప్రభావం

వాస్తుశాస్త్రంలో దిక్కులకు శక్తులు యేవిధంగా లభిస్తున్నాయి? అనే విషయం మన ప్రాచీన గ్రంథాల ఆధారంగా దిగధిపతులైన దిక్పతుల ప్రభావంచేత అని సమాధాన పరుస్తాం. కాని ఆధునిక వైజ్ఞానికదృక్పథంలో కూడా పరిశీలించి ఆయా దిశలకు లభ్యమ య్యే ప్రాకృతికశక్తి ఎట్టిదో విచారించవచ్చును.

వాస్తుశాస్త్రమంతా సూర్యగమనం ఆయా సమయాలలో భూగోళం మీద ప్రసరించే సూర్యకిరణాల ప్రభావం అనే విషయాల ఆధారంగా రూపొందించబడింది. దిశలబలాబలాలను గురించి కూడా ఆయా కాలములయందు ప్రసరించే సూర్యకిరణ ప్రసారం వాటి ప్రాకృతిక శక్తుల ఆధారంగా ఆయా దిశలు శక్తిమంతంఅవుతాయి. ఆయా దిశలకు సూర్యకిరణ ప్రసారంచేతనే ప్రత్యేక శక్తులు సంక్రమిస్తాయి. వాస్తుశాస్త్ర గ్రంథాలలో రూపొందింపబడిన వాస్తుపద విన్యాసం.

ఈ భూగోళం పడమర నుండి తూర్పుదిశగా ఆత్మ భ్రమణం చేస్తూ ఉంటుంది. ఆ భూభ్రమణ సిద్ధాంతం ప్రాతిపదికగా ఏయే సమయాలలో ఏయే దిశలను ఏయే సూర్య కిరణాలు ప్రభావితం చేస్తాయో నిర్ధారించబడింది. వరుసగా ప్రాతఃకాలము, సంగవ కాలము, మధ్యాహ్నకాలం, అపరాహ్నకాలం, సాయాహ్న కాలం అని ఐదు కాలములుగా పగటికాలము విభజింపబడినది. ఈ ఐదు కాలములయందు సూర్యకిరణాలు విడుదలచేసే ప్రాకృతికశక్తులు ఒకే విధంగా ఉండవు. అపరాజిత పృచ్ఛ అనే ప్రాచీన వాస్తు గ్రంథాన్ననుసరించి

1. ప్రాతఃకాలము: ప్రాతఃకాలమున సూర్యకిరణాలు విడుదల చేసే శక్తులకు సూర్యుడు అధిదేవత. అధిదేవత అనగా ఆయా కిరణాలు విడుదల చేసే శక్తుల స్వభావాలకు, గుణాలకు, ఫలితాలకు ప్రతీక మాత్రమే.

2. సాయంకాలము: సాయంకాలము సూర్యకిరణాలు విడుదల చేసే శక్తులకు వరుణుడు అధిదేవత. ప్రాతఃకాలము, సాయం కాలములయందు సూర్యకిరణాలు విడుదలచేసే ప్రాకృతిక శక్తులు వేర్వేరు ఫలితాలనిస్తాయి. ఈవైజ్ఞానిక విలువలను విజ్ఞులు పరిశీలించి తెలుసుకోగలరు.

ఈశాన్యదిశ:- వాస్తుశాస్త్రంలో ఈశాన్యమునకు గల ప్రాముఖ్యం గమనించదగినది. ఈశాన్యమునకు అధిపతి ఈశానుడు అనే రుద్రుడు. ప్రాతఃకాలములో విడుదలయ్యే సూర్యకిరణ సమూహంలో గల నీలలోహిత (ultra-violet rays) కిరణపుంజాలకు అధి దేవత. ఈ నీలలోహిత కిరణాలు పదిహేను గుంపులు. ఆయా గుంపులు విడుదల చేసే శక్తుల ఆధారంగా మన మహర్షులు ఆయా కిరణాలకు ఈక్రింది పేర్లు పెట్టారు.

1. నీలకంఠ	6. అతీంద్రియ	11. జ్వలత్రిశూల
2. త్రినయన *	7. సూక్ష్మ	12. గండమాల
3. సహస్రాక్ష	8. అనంత	13. నాగేంద్రహార
4. వజ్రదంష్ట్ర	9. శశిశేఖర	14. నాగేంద్రవలయ
5. అత్యుగ్ర	10. గంగాధర	15. శంకర

ఈ 15 గుంపుల కిరణాలు తమ తమ పేర్లకు తగిన ఫలితాలనిచ్చే సౌరశక్తిని విడుదల చేస్తాయి. సూర్యబింబం తూర్పుదిక్కున క్షితిజరేఖ (horizon) మీద ప్రత్యక్షమయ్యే ప్రాతఃకాలంనుండి సంగవకాలం ప్రారంభమయ్యే వరకు ఈ 15 గుంపుల సౌరశక్తులు ఈశాన్య దిశాభాగాన్ని ప్రభావితం చేస్తాయి. మనం ఎంచుకొన్న నిర్మాణ క్షేత్రంలో బాహ్యరేఖకు లోపల చుట్టూ గల 32 పదముల ఖాళీ స్థలం అనగ తొమ్మిదవభాగం (పిశాచ భాగం) విడచి మధ్య భాగంలో గృహనిర్మాణం చేస్తాం. ఆవిధంగా నిర్మించిన ఇంటికి ప్రాగాది ఎనిమిది దిక్కులు

ఏర్పడతాయి. ఈ భూగోళం పడమర నుండి తూర్పుదిశగా ఆత్మభ్రమణం చేస్తుంది. ఆ కారణంచేత మన నిర్మాణక్షేత్రం కూడా భూమితోపాటు తూర్పుదిశగా కదులుతుంది. ఆ కారణంచేత తూర్పు క్షితిజరేఖ మీద సూర్యబింబం ఉదయించగానే మొట్టమొదటి సూర్యకిరణం మన నిర్మాణ క్షేత్రానికి ఈశాన్యదిశను తాకుతుంది. ఆ విధంగా ఈశాన్యదిశ ప్రాతఃకాల సూర్యకిరణ సమూహాలచేత ప్రభావితమై మహాశక్తి సంపన్నమౌతుంది. ఉదయకాల సూర్యకిరణాల యందలి నీలలోహిత (ultra-violet rays) కిరణశక్తులు వివిధ రకాలైన ఔషధ రసాయనిక శక్తులను ఈశాన్య దిశయందు నింపియున్న గాలిలోను, నీటిలోను నింపి ఆభాగాన్ని శక్తిమంతంగా చేస్తాయి. రెండవదైన సంగమకాలం ప్రారంభంకాగానే క్రమక్రమంగా సూర్యబింబం ఆకాశంలో పైకి లేచేకొద్దీ సూర్యకిరణాలలోని పర్జన్య, జయంత, ఇంద్ర అనే కిరణ సమూహాలు వెనుకటి నీలలోహిత (ultra-violet rays) కిరణాలకు చేయూతనిస్తూ మానవ జీవితానికి అత్యవసరమైన ప్రాణశక్తిని (ఆక్సిజన్) ఈశాన్య తూర్పు భాగాలయందున్న గాలిలోని అణుసముదాయానికి పుష్కలంగా అందిస్తాయి. ఆ ప్రాణవాయువును నెమ్మదిగా గృహాభిముఖమై ఆగృహమున నివసించే ప్రాణులకు అందిస్తుంది. ఆవిధంగా తూర్పు ఈశాన్యదిశలు గృహస్థులకు ప్రాణప్రదమైనవి.

తూర్పుదిశాధిపతి ఇంద్రుడు. దేవతలకు రాజు, సమస్త శుభముల సంపదలనిచ్చే దైవము. సంగవకాలంలో సూర్యుని నుండి వెలువడే పర్జన్య, ఇంద్ర జయంత అనే మూడు సమూహాల కిరణాలు ఇంద్రసంబంధమైనవి. కాబట్టి, తూర్పుదిశ పై కిరణాలచేత మిక్కిలిగా బలపడి గృహస్థులకు అష్టైశ్వర్యములు చేకూరుస్తుంది. అందుచేతనే ప్రతిగృహానికి ఇంద్రస్థానమైన తూర్పుదిశ తగినంత వైశాల్యం కలిగి ఉండాలి. అందుచేతనే తూర్పు ఈశాన్యముల యందు ఎత్తుగా పెరిగిన సూర్యకిరణప్రసారాన్ని అడ్డగించే చెట్లను పెంచడం, కట్టడాలను నిర్మించడం చేయకూడదని వాస్తు శాస్త్రం చెబుతుంది. అంతేగాక, ఈశాన్య తూర్పు దిశలు గృహాన్నిబట్టి తగినంత వైశాల్యం కలిగి ఉండకపోతే ఆ గృహస్థులు మానసిక కళాశాంతితో, రోగగ్రస్తులై దరిద్ర దశను అనుభవిస్తూ దుఃఖాలపాలవుతారని శాస్త్రం వివరిస్తుంది.

మరో ముఖ్యవిషయంయేమనగా, ఈశాన్య, తూర్పు దిశలయందు నూయి ఎందుకు తీయాలి? నీటిలో విద్యుచ్ఛక్తిని గ్రహించేశక్తి అధికంగా ఉంది. ప్రాతఃకాల సూర్యకిరణాలు విడుదలచేసే సౌరశక్తియందలి విద్యుచ్ఛక్తి నూతి యందలి నీరు తనలోనికి పీల్చుకొని నిలువచేసి గృహస్థులకు ఇస్తుంది. అంతేగాక నీటియందలి కీటకాలను సంహరించి శుభ్రపరిచేశక్తి ఉదయకాల సూర్యకిరణాలకు మాత్రమే ఉంది. ఆ ఉదయకాల నీలలోహిత కిరణాలు (ultra-violet rays) సౌరశక్తి (solar power) తూర్పు, ఈశాన్య దిశాభాగములకు తప్ప మరే భాగములకు లభింపదు.

ఆగ్నేయ దిశ: ప్రాతఃకాలంగడచి, సంగవకాలం ఆరంభమయ్యేసరికి ఆగ్నేయ దిశాభాగంలో కొంతవరకు సూర్యకిరణప్రభావానికి లోనవుతుంది. సూర్యకిరణాలలోని సత్య, భృశ, ఆకాశ అనే కిరణ సమూహాలు ఆగ్నేయ దిశాభాగాన్నిముంచెత్తుతాయి. ఇవి అగ్నిదైవతాలు. వీటికి ఇన్ ఫ్రారెడ్ (Infra Red rays) కిరణాలని వైజ్ఞానికులంటారు. ఈ కిరణసమూహం కూడా ప్రాతఃకాల పరిపుష్టిని కలిగించే పర్జన్య, జయంత, ఇంద్ర, కిరణ సమూహాలు విడుదల చేసే శక్తులలో ఉష్ణ శాతం అధికంగా ఉంటుంది. అందుచేతనే ఈ కిరణాలను అగ్నిదైవతాలంటారు.

దక్షిణ-ఉత్తర దిశలు: భూభ్రమణవశాత్ పగలు సంగవకాలం దాటేటప్పటికి మధ్యాహ్న కాలపు సూర్యుడు మన నడినెత్తిన వెలుగులు విరజిమ్ముతూ నిట్టనిలువు కిరణాలతో భూమాతను తపింపజేస్తూ ఉంటాడు. ఈ సమయంలో విడుదలయ్యే సూర్యకిరణాలకు బ్రహ్మ అధిదేవత. ఈ బ్రహ్మ తన అధీనమైన కిరణసమూహాన్ని రెండు సమభాగాలుగా విభజించి దక్షిణోత్తరదిశలకు సమంగా విడుదల చేస్తాడు. సూర్యబింబానికి దక్షిణదిశగా వెలువడే కిరణాలకు యముడు అధిష్ఠాన దేవత. ఉత్తరదిశగా వెలువడే కిరణాలకు సోముడు అధిదేవత. ఈ కిరణపుంజాలనుండి వెలువడే ఖనిజ, లవణ, ధాతు శక్తులు భూమండలంమీద చెట్లు పెరుగుటకు, ఫలపుష్పలతాదులు వృద్ధిపొందుటకు మూలకములవుతాయి. అంతేగాక మేఘాల

ఉత్పత్తికి ఈ కిరణసమూహాలే మూల కారకములు. ఈవిధంగా మధ్యాహ్నకాలపు అధిదేవత బ్రహ్మ తనసృష్టికి కావలసిన అవసరాలను అందిస్తాడు.

నైఋతి-వాయువ్య దిశలు: ఈరెండు దిశలు భూభాగం మీద మధ్యాహ్న, అపరాహ్నకాలపు సూర్యకిరణాలు ప్రభావం చూపుతాయి.

పడమటిదిశ: సూర్యరథం పడమటి దిశయందు క్షితిజరేఖ వైపునకు సాగిపోయే కొద్దీ సాయాహ్న కాలం ఆరంభమౌతుంది. ఆకాలంలో భూమికి ప్రసారమయ్యే సూర్యకిరణాల శక్తి ప్రాతఃకాలంలో ప్రసారమయ్యే సూర్యకిరణాల శక్తికంటె విలక్షణ మైనది. సాయంకాలపు సూర్యకిరణాలలో పశ్చిమదిశాధిపతియైన వరుణ దేవుని శక్తి అధికంగా ప్రసారమౌతుంది. ఇందులో ఔషధీ గుణాలు అధికంగా ఉంటాయి. ఈకిరణాలు ప్రాణులకు ఎంతో మేలు చేస్తాయి. అందుచేత పడమటి దిగ్భాగము చాలా శక్తిమంతమైనదని వాస్తుశాస్త్రజ్ఞుల అభిప్రాయము.

పైనుదహరించిన కారణాలచేత ఆయా దిశాభాగాలు తగినంత విశాలంగా లేని యెడల సూర్యకిరణాల ప్రభావం తగినంతగా ఆయా దిశలకు లభించదు. ఆకారణంచేత ఆయాదిక్పతులు బలహీనులై యజమానికి మేలు చేయరు. ఈవిధంగానిర్మాణక్షేత్రమునందలి దిశాభాగములు ఆయా కిరణ ప్రసారశక్తి చేత బలీయములై ఆయాదిశలకు చెప్ప బడిన సత్ఫలితాలవందిస్తాయి. ఈపైన చెప్పబడిన వివరణ అంతా స్వక పోలకల్పితం, ఊహాగానం మాత్రంకాదు అపరాజితపృచ్ఛ అనే ప్రాచీన వాస్తుశాస్త్ర గ్రంథంలో చెప్పబడిన వైజ్ఞానిక వివరణలో అయిదుశాతం మాత్రమే ఇక్కడ వివరింపబడినది. ఇంకా వివరణ కావలసినవారు అపరాజితపృచ్ఛ అను గ్రంథం పరిశీలింపగలరు.

దిక్కులు - దిక్పతుల ప్రభావం

ఆయా దిక్కులు ఆయా దిక్పతుల ప్రభావానికి లోనయి గృహయజమానికి శుభాశుభఫలితాలను ప్రసాదిస్తాయి. అంతేగాదు, ఆయా

దిక్కులకు అధిదేవతలైన దేవతలయొక్క గుణ గణాలకు ప్రతిస్పందించి ఆ గృహాలలో నివసించేవారికి ఆయా స్వభావాలను ఆపాదింపజేస్తాయి. కాబట్టి, ప్రతిదిశయందు ఆయా దిక్పతులు అధిదేవతలైన గ్రహాలు ఎంతమేరకు తమ తమ ప్రభావాన్ని చూపిస్తాయో పరిశీలిద్దాం.

1. తూర్పుదిశ: తూర్పుదిశకు అధిపతి ఇంద్రుడు. దేవతలకు ప్రభువు. రాజ్యాధి కార దర్పంగలవాడు. అష్టైశ్వర్య సంపన్నుడు. ఆ ఇంద్ర దిక్పతి బలవంతుడై ఉంటే అనగా ఆదిశఇంటికి తగిన వైశాల్యం కలిగి ఉంటే ఆ గృహయజమాని మంచిరాజకీయ నాయకుడు, చతురుడు, పరిపాలనా సామర్థ్యంగల ప్రజా నాయ కుడు, అష్టైశ్వర్య సంపన్ను డుకాగలడు. ఈతూర్పు దిశకు రవి అధిదేవత. ఇతడు గ్రహరాజు. సర్వశక్తి సమన్వితుడు. రాజకార్య దురంధరుడు, శివభక్తిని ప్రసాదించువాడు, శౌర్య పరాక్రమములు గలవాడు. కాబట్టి, ఈతూర్పుదిశ తగిన వైశాల్యము కలిగి యున్నచో గృహయజమాని రాజ్యాధికారము చెలాయింప గలడు. అనేక రాజకీయ పదవులు పొందగలడు. మంచిచురుకు దనము, పుత్ర పౌత్రాభివృద్ధి కలిగి యండును. ఆగృహమునందు నివసించువారు పౌరుష వంతులు, విద్యాభివృద్ధి కలవారు, కీర్తిమంతులు, పురాణాధిక్యతకలవారు అగుదురు. మరియు మిక్కిలి ఆత్మవిశ్వాసముగల వ్యక్తులుగా రూపొంద గలరు. ఈతూర్పుదిశ యందు అష్టసిద్ధులలో మొదటిదగు మహాలక్ష్మి నివసించు చుండును. ఆమహాలక్ష్మి ప్రభావ ముచే ఆగృహస్థుడు సర్వసంపదలు పొంది సుఖ జీవనము గడుపువాడగును. ఈ తూర్పు దిక్కుతగినంత వైశాల్యము లేకుండా లోపించియున్నచో పైన చెప్పిన ఫలితాంశములు నశించి అష్టదరిద్రములు అనుభ వించును. ఆ దిశ ఎంతగా లోపించిన అంత చెడు ఫలితములు అనుభవమునకు వచ్చును. పూర్తిగాలోపించియున్నచో వంశనాశనముపొంది బంధు పుత్రాదులకు దూరమై కష్టములనుభవించును.

ఆగ్నేయదిశ: ఈదిశకు అగ్ని అధిపతి. సర్వభక్షకుడు, ఉష్ణశక్తికలవాడు. దుందుడుకు స్వభావము కలవాడు. అగ్ని బలవంతుడైనచో గృహ యజమాని సహజముగా పవిత్రు డగును. శీఘ్రకోపిష్టిఅగును. అందు నివసించువారు, పిల్లలు

కూడ దుందుడుకు స్వభా వముకలిగియుందురు. యేది మంచి యేది చెడు అని విమర్శనాజ్ఞానము తక్కువై మూర్ఖ స్వభావము కలిగియుందురు. యజమాని తనకు తానే అపకారము చేసికొను వాడగును.

ఈ ఆగ్నేయదిశకు అధిదేవత కుజుడు. పరాక్రమవంతుడు. కోపిష్టి. మూర్ఖత్వమే సహజస్వభావముగా గలవాడు. వ్యవసాయముకు కారకుడు. ఇతరులతో వాగ్వాదము చేయువాడు. కలహప్రియుడు. దేశాలు తిరుగుట యందు అభిరుచిగలవాడు. ఇతరులకు అకారణముగా నిందించు అలవాటు గలవాడు. ఆగ్నేయదిశ బలముగలిగియున్నచో అనగా ఉండవలసిన దానికంటె పెరిగియున్నచో పైన చెప్పిన గుణగణాలు, స్వభావాలు ఆగృహమునందు నివసించు జనులకు ఆవహించును. మానసిక స్థిమితము ఉండదు.

ఆగ్నేయ ప్రాచీకం వాస్తు సర్వదోషకరం భవేత్ ।
దేహరోగోవిత్తనాశో బంధుహానిర్భవిష్యతి ।।

అనగా తూర్పు ఆగ్నేయం పెరిగియున్న ఎడల అనేక దోషములు కలుగును. ధననష్టము బాంధవులు లేకుండట జరుగునని భావము. కోర్టు లావాదేవీలలో కూడ చిక్కు కొనువాడ గును. అంతేగాక

మాష మాత్రంతు మీశాన్యం, పుత్రదారాది లాభకృత్,
వ్రీహమాత్రంతు ఆగ్నేయం సర్వగ్రహభయంతధీ
దేహరోగోవిత్తనాశో బంధు హానిర్భవిష్యతి.

అనే ప్రాచీవ కారికననుసరించి, మినపగింజంత అయినా ఈశాన్యం పెరిగి ఉంటే పుత్రులు, భార్యా, పిల్లలతో సుఖంగా కళకళలాడుతూ ఆ ఇల్లు శోభించును. కాని వడ్లగింజంతయినా ఆగ్నేయదిశ పెరిగినా అనేక గ్రహపీడాదోషములు ఆవహించి యుండును. అందు నివసించువారు రోగగ్రస్తులై చర్మవ్యాధులు, దగ్గు లేక టి.బి. అపరేషనులు మొదలగు వ్యాధులు కలిగియుందురు. హప్పటితే ఆ ఇంటివారికి యిల్లగుచుండును. కాబట్టి, ఎంతమాత్రము తూర్పు ఆగ్నేయంగాని, దక్షిణ ఆగ్నేయం గాని పెరిగి యుండరాదు.

ఆగ్నేయ ప్రాచీసంయుక్తం సర్వదోషకరం భవేత్।
ఆగ్నేయ ప్రాచీకంవాస్తు తస్మాత్సర్వం విసర్జయేత్॥
(మానసారం,పేజీ.17)

కాబట్టి, అగ్నేయ దిశ పెరుగుదల ఎంత మాత్రము అంగీకరింపరాదు.

దక్షిణ దిశ: ఈదిశకు అధిపతి యముడు. యముడనగానే చాలామందికి భయం. కాని యముడు సమవర్తి. ధర్మసంరక్షకుడు న్యాయాన్యాయములను విచారించు ధర్మపరిపాలకుడు. అనగా సాక్షాత్తు పరమేశ్వరుడే. కాబట్టి ఈ దిశ యింటిటికి తగినంత వర్ధనమపరించి వైశాల్యము కలిగి యున్న ఎడల గృహయజమాని స్వార్థములేనివాడై ధైర్యవంతుడై పరోపకారపరాయణుడై న్యాయా న్యాయములను విమర్శించువాడై ధర్మమార్గమున జీవించువాడగును. కష్టసుఖము లను సమవర్తియై సమానముగా భావించువాడగును.

ఈ దక్షిణ దిశకు అధిదేవత శుక్రుడు. ఈ శుక్రుడు బలవంతుడైనచో అనగా దక్షిణదిశ వర్గారూఢమునకు తగిన విధముగా వైశాల్యము కలిగియున్నచో సమస్తసంపదలు గృహయజమాని పొందుచుండును. వాహనాలలో తిరిగెడి వాడగును. సంగీత నృత్యము లన్నీ అందు నివసించే పిల్లలు చెవికోసుకొందురు. గృహయజమాని రాజకీయ ముద్రాధి కారము కలిగి మంచిరాజకీయ పదవులు పొందుటగాని లేదా మంచి ఉద్యోగము గలవాడు గానిఅగును. విలాసపురుషుడగు అవకాశము కూడ వున్నది. ఈదిశ తగువిధంగా బలపడియున్న ఎడల అష్టసిద్ధులలో మూడవదగు మహేశ్వరీదేవి అనుగ్రహంచేత ప్రజానాయకుడై కీర్తి ప్రతిష్ఠలు పొందును.

గమనిక : దక్షిణము ఖాళీ ఉండరాదనే ఆధునికుల వాదము శాస్త్రసమ్మతము కాదు. మన శాస్త్రములలో "క్రోశమేకంతు దక్షిణే " అని యున్నది.

నైఋతి దిశ: నైఋతి దిశకు విఋతి అనే రాక్షసుడు క్రూరుడు. హింసాప్రవృత్తి గలవాడు. ఇతరులను హింసించి ఆనందించువాడు, నిరంకుశుడు. ఈ నైఋతి

దిక్పతి బలవంతు డైనచో ఆగృహయజమాని నిరంకుశుడు. ఎదుటివారి మాటను నిర్లక్ష్యము చేయువాడగును ఇరుగుపొరుగువారిని హింసించి ఆనందించు వాడగును. ఇందు నివసించువారి సంతానము కళావిహీనమై చెప్పిన మాటవినక దేశద్రిమ్మరులు అగుదురు. శత్రువులచేత పీడింప బడును. క్రమక్రమముగా వంశమునశించును. ఈ నైఋతి దిశకు అధిదేవత బుధుడు. ఈబుధుడు బలవంతుడైనచో గృహయజమాని మేనమామలఎడలఅభిమానము కనబరచును.

పడమటి దిశ: ఈ పడమటిదిశకు దిక్పతి వరుణుడు. ఇతడు జలాధిదేవత. స్త్రీజన పక్షపాతము గలవాడు. మిక్కిలి ధన వ్యయము చేసి దరిద్రమును పొందువాడు. ఈ పడమటి దిక్పతి బలముకలవాడైనచో అనగా ఇంటికి పడమటి దిశ ఇంటికి తగిన ఖాళీకంటె అదనముగా పెరిగియున్న ఎడల, ఈ ఇంటి యందు స్త్రీల పెత్తనము చెల్లుచుండును. పురుషులు మౌనముద్ర వహింతురు. ఇంటిలోని వారందరు మితిమీరి ఖర్చు చేయుచుందురు. ఆదాయము ఎంతగా వచ్చినను నిలువవుండదు. కాని, ఆఇంటి పిల్లలు చదువులందు శ్రద్ధవహింతురు.

ఈ పశ్చిమదిశకు అధిదైవతం బృహస్పతి. దిక్పతి సామాన్యుడైనా అధిదైవతం మిక్కిలిశుభుడు. కాబట్టి, వర్గారూఢమును అనుసరించి ఇంటికి తగినంత పడమర ఖాళీ స్థలము ఉన్నఎడల గృహయజమానుడు దేహపుష్టి గలిగి ధనసంపదలతో కీర్తిమంతు డగును. ఇతరులను నొప్పింపక మాటలాడును. దాతృత్వము ఇతరులకు మేలు చేయు వాడగును. రాజకీయ పరిజ్ఞానముగలిగి పంచాయతీ అధ్యక్షులగును. యం.యల్. ఏ లు గనురాణింపగలరు. దేవబ్రాహ్మణ భక్తికలిగి స్త్రీలు సౌభాగ్యవంతుడైకీర్తిని పొందియుందురు.

వాయువ్యము: వాయువ్యదిశకు దిక్పతి వాయుదేవుడు. ఇతడు అస్థిర స్వభావము గలవాడు, దేశసంచారి. మాట నిలబెట్టుకొనలేనివాడు. శారీరిక పుష్టి బలవంతుడు. ఈ వాయుదేవుడు బలవంతుడైనచో అనగా వాయువ్య దిశ ఇటు పడమరకు గాని, ఉత్తరానికి గాని పెరిగియున్నచో ఆ గృహయజమాని ఎంత ధనసంపాదన గలిగియున్నను దేశసంచారియై నిలకడలేక ధనవ్యయం చేస్తూ

దరిద్రుడగును. అనేక ఇండ్లు నిర్మించు వాడగును. అందు నివసించు స్త్రీలు, పిల్లలు చంచల స్వభావము కలవారై ప్రవర్తింతురు.

ఈ దిశకు అధిదైవతం శని. ఈ శని బలవంతుడైనచో అనగా వాయువ్య దిశ పెరిగియున్నచో గృహయజమానుడు అందు నివసించువారు సోమరి పోతులగుదురు. పిల్లలు చంచల స్వభావులై చదువుసంధ్యలు రానివారై అల్లరచిల్లరగా తిరుగు చుందురు. ఆకారణకోపము కలిగి కార్యహాని కలుగ చేసుకొందురు. వీరికి గ్రామదేవతా ఉత్సవములన్న ఇష్టము.

వాస్తులో ఆరా (ārrāh) ప్రాముఖ్యం

ఈ సమస్త చరాచర జగత్తునందంతట ప్రత్యణువు నందు అపరిచ్ఛిన్నముగ పరివ్యాప్తి చెందియున్న ఆ పరాశక్తి స్వరూపమే చైతన్యం. ఆదివ్య చైతన్యశక్తిగా రూపాంతరంచెంది కాలచక్రం అనే సాధనతో ఈ శింశుమార చక్రాన్ని గిరగిరా త్రిప్పుతూ సూర్య, చంద్ర, నక్షత్ర గ్రహతారకాసముదాయాన్ని క్రమం తప్పకుండా చలింపజేస్తూ జీవరాసుల మనుగడకు దోహదం చేస్తున్న దయామూర్తి.

ఈ సృష్టియందలి ప్రతి పదార్థంలోను అంతర్గతంగా ఉన్న ఆ చైతన్య శక్తి, ఆయా పదార్థాల నుండి ఆయా పదార్థాల ఆకార ప్రమాణాలకు తగిన విధంగా కిరణ ప్రసారం జరుగుతూ ఉంటుంది. ఆ కిరణాలు మన కంటిలోని రెటీనా (retina) అనే కంటిపాపకు తాకగానే ఆ వస్తువును మనం గుర్తించ గలుగుతాం. ఈ నాటికి వైజ్ఞానికులంతా దీనిని ధృవీకరిస్తారు.

అయితే పదార్థం నుండి వెలువడే కిరణాలు అనగానే సూర్య కిరణాలవలెనో, చంద్ర కిరణాలవలెనో ఉంటాయి అనుకోకూడదు. కాంతి అంటే మనం మామూలుగా అనుకొనే తెల్లని వెలుగేకాదు. పదార్థం నుండి వెలువడే కిరణాలకు యేవిధమైన రంగు ఉండకపోవచ్చు, యే పదార్థమేనా మన

దృష్టిగోచరం అవుతున్నదంటే ఆ పదార్థం నుండి కిరణ ప్రసారం జరుగుతున్నదన్నమాట.

కాబట్టి, చరాచర జగత్తునందలి ప్రతిపదార్థం తన స్థాయికి తగినంత చైతన్యం కలిగియుంటుంది. అయితే, ఈ చైతన్యం మనుషులలో అధికంగా ఉంటే జంతువులలో కొంత తగ్గివుంటుంది. జడపదార్థాలైన చెట్లు, పొదలు, లతలు, తీగలు, ఫలపుష్పాలలో యింకా తక్కువగా ఉంటుంది. మొత్తంమీద పిపీలికాది బ్రహ్మపర్యంతం ఈ చైతన్యం ఆశ్రయించి ఉంటుంది. చెట్లు, పొదలు, లతలు, తీగలు, ఫలపుష్పాలలో కూడా చైతన్యం ఉందని, వీటికి కూడా మానవులవలె సుఖదుఃఖాలు ఉన్నాయని డా. జగదీశ్ చంద్రబోసు వైజ్ఞానిక పద్ధతిలో ఋజువుపరచారు.

పైవిషయాలు అవగాహనచేసుకొంటే సృష్టిలో ఆకార విశేషానికి చాలా ప్రాముఖ్యముంది. అందుకే పెద్దలంటారు ఒక్కో ముఖంచూస్తే పెట్టబుద్ధి ఒక్కో ముఖం చూస్తే కొట్టబుద్ధి అని. అందుకు కారణాలు ఆయా వ్యక్తులయొక్క ముఖారవిందాలు విడుదలచేసే ఆకర్షణ వికర్షణ శక్తులు అటువంటివి అని పిండితార్థం.

అందుచేతనే, మనకు కొన్నివస్తువులను చూడగానే హృదయాంతరాళము నుండి ఆనందము పెల్లుబుకుతుంది. ఆ ఆనంద తరంగాల తాకిడికి మన శరీరయంత్రాంగం ప్రతిస్పందించి అనేక జీవరసాయనిక ప్రక్రియలకులోనై కాంతి కిరణాల ను విడుదల చేస్తుంది. ఆ కాంతికిరణాలు ఆ వ్యక్తిచుట్టూ కాంతి వలయంగా రూపుదిద్దుకొంటాయి. ఆ కాంతివలయమే ఆరా (Ārrāh) గా యేర్పడుతుంది. ఆరా అనగా ప్రతిపదార్థానికి చుట్టూరా యేర్పడి ఉండే జీవకాంతి. ఈ జీవకాంతినే వైజ్ఞానికులు ఆరా (Ārrāh) అని పిలుస్తారు. ఈ జీవకాంతిని మనం మామూలు కంటితో మాత్రం చూడలేం. కానీ యోగులు ఈ కాంతిని స్పష్టంగా చూడగలరు. బౌద్ధ సాహిత్యంలోనూ థియోసాఫికల్ సాహిత్యంలోనూ (Theosophical Literature) ఇంకా చైనా, టిబెట్

మొదలగు దేశాలలోను బౌద్ధ సాహిత్యంలోను ఆరా గురించి విపులమైన వర్ణనలున్నాయి. అందుకు సాక్ష్యంగా మన భారతీయదేవతల యొక్క చిత్రాలలో దేవతల తలల చుట్టూరా గుండ్రని కాంతివలయం చిత్రించబడుతూ వస్తుంది. ఈ ఆరాను భౌతికనేత్రాలతో మాత్రం చూడలేము.

ఈ జీవకాంతి మానవునిచుట్టూ ఆపాదమస్తక పర్యంతము అండా కారంగా వ్యాపించియుంటుందని థియొసాఫికల్ సాహిత్యంలో (Theosphical Literature) వర్ణించబడినది. ఆయా వ్యక్తుల గుణగణా లకు అనుగుణంగా కాంతిలో భేదంఉంటుంది. రోగగ్రస్తులైన వారి ఆరాలో నల్లని చారలు ఏర్పడతాయి. ఆరోగ్యవంతుని ఆరా లేత గులాబీరంగులో కాంతులు విర జిమ్ముతుందని వ్రాయబడి ఉంది.

ఈ ఆరా జడపదార్థాలకు కూడా ఉంటుందని గదా మనం చదివాం. జడపదార్థాల ఆరా బలహీనంగా ఉంటుంది. కారణం ఏమంటే ఆ జడపదార్థాల యందలి చైతన్య ప్రమాణం తక్కువ కావడమే. ఈ ఆరా గురించి అనేకమంది ఆధునిక శాస్త్రవేత్తలు కూడా వైజ్ఞానిక పద్ధతులలో పరిశోధించి నిర్ణయించారు. రష్యాలో ప్రముఖ పారా సైకాలజిస్ట్ డా. కిర్లియన్ (Para Psychologist Dr.Kirlian)అతని సహాయ కుడు పెమియన్ (Dr. Pemian)అనే శాస్త్రవేత్తలనేక పరిశోధనలు చేసి వస్తువులలో గల ఈ ఆరాను ఫోటోలు తీయగలిగారు. అంతేగాక ఈజిప్షియన్, గ్రీక్, రోమన్, భారతీయ సాహిత్యాలలో ఈ ఆరాఅనబడే జీవ కాంతి గురించి ప్రస్తావనలున్నట్లు తెలియవస్తున్నది.

ఈ పైవిషయమంతా ఎందుకు చెప్పవలసివచ్చిందంటే అనేక పదార్థాల సమ్మేళనంతో రూపుదిద్దుకొని సర్వాంగ సుందరంగా కనిపించే ఇంటికికూడ ఆరా సిద్ధాంతం వర్తిస్తుంది. గృహనిర్మాణంలో అనేక పదార్థాలు వినియోగిస్తాము. ఆయా పదార్థాలు విడుదలచేసే కాంతికిరణాలు సమ్మిళితమై ఈ ఆరా రూపుదిద్దుకొంటుంది. ఈ ఆరా యొక్క స్వభావము ఇంటికి ఉపయోగించిన ఆయా పదార్థాలగుణగణాలకు అనుగుణంగా ఉంటుంది. కాబట్టి, మనశిల్ప

ఋషులు యేయే పదార్థాలు ఇండ్లకు వినియోగించాలో ఆయా పదార్థాలను మాత్రమే వినియోగించవలెను. నిషేధింపబడిన పదార్థాలను గృహ నిర్మాణంలో ఎంతమాత్రం వినియోగించరాదు.

ఆకారంలో అద్భుతశక్తులు

పాంచభౌతికమైన సజీవ ఆకారవిశేషానికి చాలా ప్రాముఖ్యం ఉందని ఆరా తెలియజేస్తుంది. ఇది పాంచభౌతికమే అయినా నిర్జీవ జడపదార్థాల సమ్మేళనంతో రూపుదిద్దుకున్న ఆయా కట్టడాలకు ఈ ఆరా సిద్ధాంతం కూడా వర్తిస్తుంది. గృహం సజీవమైనా నిర్జీవమైనా పాంచభౌతిక అణుసముదాయాల కూడిక తోనే రూపొందిపబడుతుంది. ఏదైనా ఒక నిర్మాణాన్ని ఉదాహరణగా తీసుకొనండి. ఆ నిర్మాణం యొక్క ఎత్తు, రంగు, రూపం, ఆనిర్మాణంలోపల గల వైశాల్యం, ఆ నిర్మాణంలో ఉపయోగించే ఇటుకలు, సున్నం, కలప, ఇంకా అనేక విధాలైన పదార్థాల సమ్మేళనం ఆయా పదార్థాలు విడుదల చేసే కాంతితరంగాల కలయికచేత జరిగే రసాయనిక చర్యలు, ఆయా జీవరసాయనిక చర్యలవల్ల విడుదలయ్యే కాంతితరంగ సమ్మేళనం మొదలైన సామూహిక ప్రభావం చేత ఆ కట్టడానికి ఆరా రూపు దిద్దుకుంటుంది. ఆ ఆరా ఆ కట్టడంలో గల ఇంటియొక్క ఆకారప్రాకార పరిమాణాలను అనుసరించి, ఆరా స్వరూపం ఏర్పడుతుంది. ఈ ఆరాను మన భౌతికనేత్రాలతో చూడలేము గనుక ఆరా లేదనుకోవడం పొరపాటు.

ఈజిప్టు అతిప్రాచీన దేశం. ఆదేశంలో పిరమిడ్ (Pyramid)అనే ప్రాచీన కట్టడాలున్నాయి. ఇవి ఎన్నోవేల ఏండ్లకు పూర్వం నిర్మింపబడి ఉన్నాయి. ఈ కట్టడాలు ఖచ్చితమైన ఉత్తరదక్షిణ దిశలకు అనుగుణంగా నిర్మించారు. ఈ కట్టడాలు ఈనాటి విజ్ఞానశాస్త్రానికి అందుబాటులోలేని అతీతమైన విజ్ఞానసూత్రాల నుపయోగించి నిర్మించబడినవని విలియం పెట్రీ (William Petri) అనేశాస్త్రవేత్త అంటారు. ఆయా పిరమిడ్ల ఆకృతి ఎలక్ట్రోమేగ్నటిక్ తరంగాలను (Electro-magnetic waves) రోదసిమండి విడుదలయ్యే కాస్మిక్ కిరణాలను (Cosmic rays) తన వైపునకు ఆకర్షించుకొనే

శక్తికలిగియున్నదని చెక్ దేశపు కారిల్ డ్రాబర్ (Carl Draber) అభిప్రాయ పడుతున్నారు.

యూరోపియన్ అతీంద్రియ పరిజ్ఞాన సంస్థవారు కూడా పిరమిడ్ లలో అట్టి అపూర్వశక్తి పిరమిడ్స్ యొక్క అకృతి, నిర్మాణదిశను బట్టి ఏర్పడుతుందని ఆసంస్థవారు అభిప్రాయపడుతున్నారు. అంతేగాదు, ఆయానిర్మాణములు ఏయే పదార్థాలతో నిర్మింప బడినవో ఆయా కట్టడాలు ఆయాపదార్థాల లక్షణాలను ప్రదర్శిస్తాయని నిర్ధారించారు.

ఈ విధమైన వైజ్ఞానిక దృష్టితో పరిశీలించి చూస్తే మన వాస్తుశాస్త్రాలు మయమతం, మానసారం, సమరాంగణ సూత్రధార మొదలైనవాటి యందు వివరింప బడిన దుర్గ, సౌధ, హర్మ్య, భవనాది నిర్మాణ విశేషాలు ఎటువంటి కట్టడానికి ఎన్ని శిఖరాలు ఎన్ని కలశాలు మొదలైనవి ఉండాలి అనే అనేక విషయాలు ఈ అకృతి నిర్మాణ సూత్రాలకు అనుగుణంగానే ఉన్నాయని అభిప్రాయం ఏర్పడుతుంది. విశ్వకర్మ వాస్తుశాస్త్రంలోను, మయమత వాస్తుశాస్త్రంలోనూ ప్రాసాద, సౌధ, హర్మ్య, భవన నిర్మాణశైలి మిక్కిలి విస్తారంగా వివరింపబడింది. ఆయా నిర్మాణాలలో ఫలానా పదార్థమే ఉపయోగించాలి ఫలానా కలపనే వినియోగించాలి. ఫలనా చెట్లకలపను విని యోగించరాదు అనిఖచ్చితంగా నిర్దేశించిన భారతీయ శిల్పిఋషుల పదార్థ విజ్ఞానమెంత అనుభవపూర్వకమైనదో గ్రహించాలి. ఇదంతా ఎందుకు వివరింప బడుతుందంటే మన శాస్త్రాలలోని రహస్యాలను ఏ విదేశీయ ప్రముఖుడో మనకు తెలియ చెప్పేంత వరకు మనం నమ్మలేనంత అజ్ఞానానికి దిగజారిపోయాం. కాబట్టి, ఇప్పటికైనా విజ్ఞానులైన పండితులు, ప్రభుత్వాలు ఈ నగ్న సత్యాన్ని గుర్తించి భారతీయ వాస్తుశాస్త్రాల పరిశోధనకు పూనుకోవాలి. భారతీయ వాస్తు శాస్త్రాలను ఇంజనీరింగుకళాశాలలో అధ్యయనం చేయవలసినదిగా పాఠ్య ప్రణాళికలు రూపొందించాలి.

BIBLIOGRAPHY

1. Aparājita Pṛcchā of Bhuvanadēva Edited with an introduction by P.M. Mankad, Gaekwad Oriental Series No. 105, Oriental Institute, Baroda, 1950.
2. Mayamuni Viracitaṃ Mayamatam, Sanskrit text critically edited by T. Gaapati Sasrti, Trivendrum Sanskrit Series No. 65, Trivendrum, 1919.
3. Mayamata - Traite Sanskrit D' Architecture, vols.1 &2, critically edited with French Translation & notes by Bruno Dagens, French Institute of Indology Series No. 40-1, 2, Pondicherry, 1970.
4. Mānasāra on Architecture and Sculpture, Sanskrit text with original notes, vols. I to III by Prasanna Kumar Acharya, Oxford University Press, London, 1933.
5. Dictionary of Hindu Architecture - P.K. Acharya, Oxford University Press, London, 1927.
6. Samarāṅgaṇa Sūtradhāra of King భోజదేవ vols. I & II ed., by T.Gaṇapati Sastri, Gaekwad Oriental Series Nos. 25, 32, Central Library Baroda, 1924.
7. Viśvakarma Vāstuśāstram with Sanskrit Commentary eds. K. Vasudeva Sastri & N.B. Gadre, Tanjore Saraswathi Mahal Series No. 85, T.M.S.S.M. Library, Tanjore, 1958.

****

TEXTS AND STUDIES

बालबोधः

BĀLABODHAḤ

Eds.,
Prof. V.Venkataramana Reddy
Dr T.S.R.Narayanan



ORIENTAL RESEARCH INSTITUTE
SRI VENKATESWARA UNIVERSITY
TIRUPATI

PREFACE

Under the series of Texts and Studies, the S.V.U.Oriental Journal is publishing some rare and unpublished manuscripts in the form of independent treatises (prakaraṇa granthas) on Śāstrās and Darśanās deposited in the Oriental Research Institute's Manuscripts Library. In this series some small, minor works dealing with the fundamentals of Indian philosophy are also published to inculcate interest among the general public who are enthusiastic to know the basics of the subject written in simple language.

In this connection "Bālabōdha" a small work which is in the form of a dialogue between a teacher and a disciple is brought out in this issue. The dialogue method in the form of questions and answers (Prasnōttara Saṃvāda Paddhati) belongs to ancient Indian tradition which is usually adopted in the Upanisadic period and is also a convenient way for exposition of the difficult subject matter.

Even the Buddhist philosophers are also adopted this method in a Pāḷi text '*Milinda Pañho*', which is a spiritual dialogue between the Bactrian Greek King Menander and a Hindu converted Buddhist monk Thera Nāgasena (175 B.C.). "It is not only a comprehensive exposition of Buddhist metaphysics, ethics and psychology but also a valuable historical document and literary achievement as a work of Theravāda Buddhism in Pāli prose." (For further details See : Shankar Goyal's article in this issue, pp. 19-26).

Bālabōdha, the present text is edited with a solitary palm leaf manuscript bearing the Stock No. 1267(a) deposited in the S. V.U. O.R.I. Library.

According to the Colophon of the text the work is ascribed to Śrī Ādi Śaṅkarācārya. No name is better known to the history of Indian philosophy than that of Śrī Śaṅkarācārya and no doctrine has exercised greater influence than his on Hindu thought in general. Its' profund influence is conceived even at present, notwithstanding the existence of a number of rival systems in Indian philosophy.

Like Kavikulaguru Kāḷidāsa who has been attributed to several works in Sanskrit literature, Śrī Ādi Śaṅkarācārya as a philosopher enjoys as the author of many philosophical works in Indian Philosophy. Śrī Śaṅkara is praised both by traditional and modern scholars as "the Prince of Philosophical Prose", whose diction in Sanskrit is well-known for its clarity, decency, decorum, digninty and above all a great sanctity pervades through out Ācārya's writings. All the above elements may be experienced even in this small work also.

ज्ञानादेव हि कैवल्यम् as the dictum goes in Advaita philosophy. "It is often been misunderstood that according to Śaṅkara, Knowledge or illumination (Jñāna) is a mere means of *mokṣa* or freedom. But it is more appropriate to say that *mokṣa* or freedom, according to Śaṅkara is nothing but illumination (Jñāna). श्रुतयो ब्रह्मविद्यानन्तरं मोक्षं दर्शयन्त्यो मध्ये कार्यान्तरं

वारयन्ति (ब्रह्मसूत्रशाङ्करडाष्यम् 1-1-4). (For further details See : G.C. Nayak's article in this issue, pp. 6ff).

Thus, Bālabōdha which is attributed to Śrī Śaṅkara, is a short manual dealing with the basic tenets of Indian philosophy in general and Advaitā in particular. It is in the form of a dialogue betwen a teacher and a student written in a chaste and lucid style in Sanskrit.

Tirupati - V.Venkataramana Reddy
2.09.2001 - T.S.R.Narayanan

विषयसूचिका

श्रीमच्छङ्करभगवत्पादचरणारविन्दाभ्यान्नमोनमः।

बालबोधः

आध्यात्मविद्याप्रबोधप्रकारंव्याख्यास्यामः।
आधिभौतिकाधिदैविकाध्यात्मिकादिता
पत्रयाग्निसन्तप्तस्सकलसाधनोपेतस्संसाराद्वि-रम्य शिष्यस्सद्गुरुं शरणं गत्वा साष्टाङ्गं प्रणिपत्य विज्ञप्तिं करोति। भो! स्वामिन् मम संसारनिवृत्तिं कुरु।

गुरुरुवाच-

अरे शिष्य तव संसारनिवृत्तिःज्ञानेन भवितव्या।ज्ञानञ्च श्रवण मनननिधिध्यासनैःब्रह्मसाक्षात्कारो भवति।

शिष्य उवाच-

भो स्वामिन्
श्रवणन्नाम किम्?
मननन्नाम किम्?
निदिध्यासनन्नाम किम्?
कस्साक्षात्कारः?

गुरुरुवाच-

भोवत्स-श्रवणन्नाम वेदान्तवाक्यानामुपक्रमोपसंहारतात्पर्यलिङ्गानां साधनचतुष्टययुक्तस्सन् श्राव्यम्।
मननन्नाम
श्रुतार्थस्य उपपत्यनुपपत्तिभ्यां युक्तिभिरालोचनं मननम्।
निदिध्यासनन्नाम
मनसि निश्चितार्थस्य तदेकनिष्ठत्वेन संशयविपर्ययत्यागेन अवस्थानं निदिध्यासनम्।स एव फलितसाक्षात्कारः। श्रुतिवाक्यं प्रमाणम्।
भिद्यते हृदयग्रन्थिः छिद्यन्ते सर्वसंशयाः।

क्षीयन्ते चास्य कर्माणि तस्मिन्दृष्टे परावरे।।

शिष्यः-

भो स्वामिन्! साधनचतुष्टयन्नाम किम्?

गुरुरुवाच-

नित्यानित्यवस्तुविवेकः।
इहामुत्रार्थफलभोगविरागः।
शमादिषट्कम्।
मुमुक्षुता च।
नित्यमात्मस्वरूपं हि दृश्यन्तद्विपरीतकम्।
एवं यो निश्चयस्सम्यक् विवेकोऽस्य नरस्य वै।।
जगत्सर्वमनित्यम्। ब्रह्मैव नित्यम्।इहामुत्रफलभोग विरागोनाम
ब्रह्मादिस्थावरान्तेषु वैराग्यं विषयेष्वनु।
तथैव काकविष्ठायाः वैराग्यं तद्धि निर्मलम्।।
इहपरसुखविषयेषु वैराग्यं विरागः।
शमादिषट्कंनाम शमोदमउपरतिस्तितिक्षा श्रद्धासमाधानम्।

शमोनाम-

सदैव वासनात्यागश्शमोऽयमिति शब्दितः।

दमोनाम-

निग्रहो बाह्यवृत्तीनां दम इत्यभिधीयते।

उपरतिर्नाम-

विषयेभ्यःपरावृत्तिः परमोपरतिर्हि सा।

तितिक्षा नाम-

सहनं सर्वदुःखानां तितिक्षा सा शुभामता।

श्रद्धा नाम-

निगमाचार्यवाक्येषु भक्तिश्श्रद्धेति विश्रुता।

समाधानन्नाम-

चित्तैकाग्र्यन्तु संलक्ष्ये समाधानमिति श्रुतम्।
एतत् शमादिषट्कम्

मुमुक्षुता-

संसारबन्धनान्मुक्तिः कथं स्यान्मे कदा विधे।
इति यासु दृढा बुद्धिर्वक्तव्या सा मुमुक्षुता।।
एवं साधनचतुष्टयसम्पन्नस्यैव ब्रह्मात्मैक्यज्ञाने अधिकारः।
आत्मैकविज्ञानं विचारेण विना न जायते।विचारः कार्यः।

शिष्य उवाच-

विचारोनाम-

गुरुरुवाच-

अहं कः?इदं सर्वं कथंजातम्? कुत्र वा लयं गच्छति?
सदा सद्भिः विचारः कार्यः

शिष्यउवाच-

भो स्वामिन्! अहन्तुविचारन्नजानामि सन्तः कुत्र वा सन्ति? को वेद? त्वमेव मां करुणाकटाक्षपोतेन संसारवारिधेः पारंदर्शय त्वमेव मे गतिः।

श्रीगुरुरुवाच-

भो वत्स! मय्येव तव दृढा भक्तिश्चेत् श्रुणु। त्वन्तु देहो न भवसि। अतः जडत्वात् दृश्यत्वात् दृश्यादन्यो द्रष्टेति न्यायात्।अमङ्गळत्वाच्च। नित्यत्वाच्च।सविकारत्वाच्च जात एव देहस्त्वन्न भवसि। त्वन्तु चैतन्यमात्रम्।

शिष्य उवाच-

भो स्वामिन् अहं देहो न भवामि चेत् देहस्य
सुखदुःखम्मां बाधते।अत एव देह एवाहम्।

गुरुरुवाच-

देहो जडः

शिष्य उवाच-

कथञ्जडः देहस्तावत् बाल्यमारभ्य नित्यं वर्धते जडस्य वृद्धि र्न संभवति। एवमेव सर्वम्।

गुरुरुवाच-

भो शिष्य! देहतादात्म्येन तव सुखदुःखं प्रतिभाति। यथा

धनादिकन्नष्टञ्चेत् दु ख भवति। तेनैव द्रव्यादिकं स्वयं भवति वा
सुखदुःखयोः कारणाभावेऽपीति।
यथा लाभालाभे तादात्म्येन सुखदुःखे भासतः।
तथैव देहतादात्म्येन सुखदुःखे प्रतिभासतः।।
यथा द्रव्यादिभ्यः स्वयं भिन्नः तथैव देहात् स्वयं भिन्नः।जड
त्वञ्च श्रुणु- देहो वर्धते इतिकृत्वा देहो जडो

न भवतीति यद्वदसि तदसत्। जडस्यापि वृद्धिदर्शनात्। यथा
वेदिका मृद्रूपा जडापि मृन्निक्षेपेण कुड्यादिरूपेण वर्धते।
किन्तन्मात्रेण चैतन्यं भवति वा। तथैवान्नमयशरीरस्य पुनःपुनः
अन्नन्नित्यन्निक्षेपेण देहो वर्धते। अत एव जडः।अमङ्गळत्वाच्च

श्रुणु-

जन्मकालपरामर्शेअमङ्गळंसिध्दमेव।तवदेहःदृश्यत्वं कथमिति चेत् मम शरीरे श्यामगौरवत्वादिना प्रतीयमाने कृश स्थूलत्वादिभिश्च सिद्धमेव। त्वन्तु द्रष्टा।अनित्यत्वं श्रुणु।बाल कौमाराद्यवस्थायुक्तत्वात् सविकारित्वम्।त्वन्तु देहाद्यविकारः। नित्यश्च। योऽहं बाल्ये क्रीडासक्तः यौवने विषयासक्तः वार्धक्ये चिन्तायुक्तः तावत्तावत् सोऽहमित्यनुभवात् ताभिर्व्यवस्थाभिर्युक्तस्य नित्यत्वम्। तस्माद्देहो न भवसि।त्वञ्चिन्मात्रोऽसि साक्षी।

शिष्य उवाचः-

भो! स्वामिन् तव प्रसादलेशात् देहो न भवामीति मम ज्ञानं
जातम्। तावता मम को लाभः?

गुरुरुवाचः-

यदा त्वं पञ्चीकृतपञ्चमहाभूत समभवस्थूलशरीरन्नभवसि तदा
नामरूपजातिवर्णाश्रमादयस्तव न सन्ति। एतत् सर्वं स्थूल **शरीरस्यैव।**

शिष्य उवाचः-

भो स्वामिन्! त्वत् प्रसादात् सत्यं त्वदाज्ञया अहं स्थूलदेहो न
भवामि। तत्सम्बन्धाः वर्णाश्रमादयस्स्त्रिपुन्नपुंसकादयः श्यामगौर

वत्वादि नामरूपादयः मम न सन्ति।अतः परमिन्द्रियाण्यहम्। इन्द्रियेषु सत्सु पश्यामि श्रृणोमि स्पृशामि इत्याद्यनुभवाच्च इन्द्रियाण्यहमेव।

गुरुरुवाच:-

भे वत्स! इन्द्रियाण्यपि जडानि त्वन्नभवसि पञ्चभूतकार्यत्वात्

शिष्यः:-

भो स्वामिन् इन्द्रियाणि जडानि कथं भूतकार्याणि कथम्?

गुरुरुवाच:-

यो वत्स इन्द्रियाणि आत्मानन्नजानन्ति परमपि न जानन्ति यथा प्रदीपवत्। भो श्रोत्र इदानीं त्वं अत्र तिष्टसीत्युक्ते भो स्वामिन् अत्र स्थास्यामीति वक्तुमसमर्थं एवं सर्वाणि करणानि अत जडानि। भूतकार्यं कथमिति श्रुणु।
श्रोत्रेन्द्रियमाकाशकार्यम् आकाशाध्यात्मिक गुणशब्दग्रहणे साधनम्।
त्वगिन्द्रियं वायुकार्य वाय्वाध्यात्मिकगुणस्पर्शग्रहणे साधनम्।
चक्षुस्तेजःकार्यम्। तेज आध्यात्मिकगुणरूपग्रहणे साधनम्।
रसनेन्द्रियमपां कार्यम्। जलाध्यात्मिकगुणरसग्रहणे साधनम्।
एतानि ज्ञानेन्द्रियाणि। पञ्चभूतसत्वगुणादुत्पन्नानि।अथ कर्मेन्द्रियाणि श्रुणु।

कर्मेन्द्रियाणि:-

वाक् आकाशकार्यम् आकाशाध्यात्मिकगुणशब्दो वदति। पाणीन्द्रियं **वा**युकार्यम्। वाय्वाध्यात्मिकगुणेन गृह्णाति। पादेन्द्रियं तेजः कार्यम्। तेज **आ**ध्यात्मिककार्यं गमनादिकं करोति।गुह्येन्द्रियमपांकार्यम्।जलाध्यात्मिककार्यम्। **मू**त्ररेतोत्सर्गादिकं करोति। गुदेन्द्रियं पृथिवीकार्यम्। पृथिव्याध्यात्मिकगुणम्। **पु**रीषादिकं करोति। एवं कर्मेन्द्रियाणिपञ्चभूतरजोगुणेभ्यः उत्पन्नानि। **प**ञ्चभूततमोगुणात् विषया उत्पन्नाः। शब्दस्पर्शरूपरसगन्धाः वचनादानगमन **वि**सर्गानन्दाः। एतानि सर्वाणीन्द्रियाणि पञ्चभूताध्यात्मिक कार्याणि जडानि ।स्वस्वदेवतानुग्रहेण स्वस्वविषयान् प्रति वर्तन्ते।

शिष्यः-

कस्येन्द्रियस्य किं दैवतम्?

गुरुरुवाच-

श्रोत्रेन्द्रियस्य दिगधिदैवतम्
त्वगिन्द्रियस्य वायुरधिदैवतम्
चक्षुरिन्द्रियस्य सूर्योऽधिदैवतम्
रसनेन्द्रियस्य वरुणोऽधिदैवतम्
घ्राणेन्द्रियस्याश्विनीदेवतावधिदैवतम्
वागिन्द्रियस्याग्निरधिदैवतम्
पाणीन्द्रियस्य इन्द्रोऽधिदैवतम्
पादेन्द्रियस्य विष्णुरधिदैवतम्
पाय्विन्द्रियस्य मृत्युरधिदैवतम्
गुह्येन्द्रियस्य प्रजापतिरधिदैवतम्
इन्द्रियाणामधिभूतञ्च श्रृणु
श्रोत्रेन्द्रियस्य श्रोतव्यमधिभूतम्
नेत्रेन्द्रियस्य द्रष्टव्यमधिभूतम्
त्वगिन्द्रियस्य स्पर्शनोऽधिभूतम्
रसनेन्द्रियस्य रसग्रहणमधिभूतम्
घ्राणेन्द्रियस्य गन्धग्रहणमधिभूतम्
वागिन्द्रियस्य वक्तव्यमधिभूतम्
पाणीन्द्रियस्य दातव्यमधिभूतम्
पादेन्द्रियस्य गमनमधिभूतम्
पाय्विन्द्रियस्य विसर्जनमधिभूतम्
उपस्थेन्द्रियस्य उत्सर्जनमधिभूतम्
सर्वाणि करणानि स्वस्वदेवतानुग्रहेणैव स्वस्वविषयान् जानन्ति।अत एव जडानि तानि त्वन्न भवसि।

शिष्य उवाच:-

भो स्वामिन् सत्यम् इन्द्रियाणि जडानीति मम ज्ञानञ्जातम्।परं मन एवाहम्।स्वस्थे मनसि पश्यामि श्रृणोमि तदभावे न पश्यामि न श्रृणोमि अत एव मन एवाहम्।

गुरुरुवाच-

भो वत्स!मनःकथं त्व भवसि? मे मनः इदानीं समाधानतया तिष्ठतीत्यनुभवात् मनसोऽपि भिन्न एव त्वम्मनस्तव दृश्यम्।मनसस्त्वन्दृष्ट्वा मनस्तवाधीनत्वाच्चातएवमनो न भवसि।प्राणे पश्यामि श्रृणोमि प्राणाभावे न पश्यामि न श्रृणोमि अत एव

शिष्य उवाचः-

भो स्वामिन्! सत्यं मनो न भवामि बुध्या निश्चितेऽर्थे मनो धावति। अत एव बुद्धिरेवाहम्। साप्यन्तःकरणवृत्तित्वात्। अत एव प्राणएवाहमस्मि। **गुरुरुवाचः**-भो वत्स प्राणस्त्वन्न भवसि जडत्वात्।

शिष्यः

भो स्वामिन् प्राणो जडः कथम्?

गुरुः-

शृणु रात्रौ प्रसुप्तस्य पुरुषस्य वस्तूनि चोरो गृहीत्वा गच्छति तदार्मी प्राणस्तिष्ठत्योव । कथन्नाव बुध्यते। अत एव जडः।

शिष्यः-

भोस्वामिन्! प्राणो जडश्चेत् जडशरीरं कथञ्चेष्टयति जडस्य चेतनायोगात् ।

गुरुः-

श्रृणु जडस्यापि जडचालकत्वं लोके दृष्टमस्ति यथा चण्हमारुतः गृहोपरिस्थिततृणादीन् नभसि भ्रामयित्वान्यत्र पातयति। किन्तावता वायुश्चैतन्यं भवति वा । एवं प्राणस्यापि देहचेष्टकत्वम्।अत एव प्राणोऽपि त्वन्न भवसि।

शिष्यः-

भो स्वामिन् !त्वदाज्ञया एतत्सर्वमहन्नभवामि। तावता मम को लाभः?

गुरुः-

अरे शिष्य! सावधानतया श्रृणु। एतत् सर्वं सप्तदशकं लिङ्गशरीरं त्वं यदा न भवसि। तदानीं देवतिर्यङ्मनुष्यादिजन्मादिकन्नास्ति। यथा जानुभग्नपङ्गोरिव गमनागमनन्तव नास्त्येव।

शिष्यः-

भो स्वामिन्ः! त्वत्प्रसादादेव सत्यं परञ्च प्राणमनो बुद्दि दशेन्द्रिय समन्वितम्। अपञ्चीकृत भूतोत्थं सूक्ष्माङ्गं भोगसाधनम्।

शिष्यः-

भोस्वामिन्।एतत्सर्वमहन्न भवामि तर्हि कोऽहमिति मामहन्नजानामि।

कृपया स्वामिना वक्तव्यम्।

गुरुः-

भो शिष्य! इदमेव तव कारणशरीरं कथम्? भो शिष्य अरे सर्वज्ञानासि स्वात्मानमेव न जानामीति वदसि। इदमेव तवाज्ञानं सर्वेषां स्थूलसूक्ष्म शरीराणां कारणत्वात् कारणमित्याभिधीय्यते। इयमेवाविद्या संसारानर्थदायिनी। "आब्रह्म ज्ञानैक निलया अस्या निवृत्तिरेव मुक्तिः। मुमुक्षुभिः प्रयत्नैः परिहर्तव्या"।

शिष्यः-

भो स्वामिन् कथं परिहर्तव्या?

गुरु

अरे शिष्य! त्वमेव मामहन्नजानामीति वदसि। तर्हि त्वत्तोऽन्यः कोऽपि वदति वा? वक्ता श्रोता द्रष्टा त्वमेव।

शिष्यः-

अस्मिन्नर्थे श्रुतिः प्रमाणं वर्तते वा?

गुरुः-

अरे वत्स! सर्वेषां वेदान्तानां तात्पर्यम् अत्रैव श्रुतिवाक्यं प्रमाणम्। "नान्यतोऽस्मि वक्ता नान्यतोऽस्मि श्रोता नान्यतोऽस्मि मन्ता नान्य तोऽस्मि द्रष्टा चेति" येन वा पश्यति येन वा श्रुणोतीत्यादि प्रमाणानि बहूनि सन्ति। त्रिषु धामसु यत् भोज्यं भोक्ता भोगश्च यत् भवेत्। तेभ्यो विलक्षणस्साक्षी चिन्मात्रोऽहं सदाशिवः।।

स्मृतिरपि :-

क्षेत्रज्ञञ्चापि मां विद्धि सर्वभूतस्तमात्मानमिति।

पुराणञ्च:-

सकल इदमहञ्च वासुदेवः परमः पुमान् परमेश्वरस्स एकः।
इति मतिरमला भवत्यन्ते हृदयगते व्रज ताम् विहाय दूरात्।
एवं विज्ञानेन स्वात्मरामस्सन् यस्तिष्ठति स ब्रह्म सशिवस्स
हरिस्सेन्द्रस्सोऽक्षरः परमस्वराट्।
ज्योतींषिविष्णुःभुवनानिविष्णुर्वनानि विष्णुर्गिरयो दिशश्च। नद्यस्समुद्राश्च स
एवसर्वम्। इदन्त्वन्नास्ति च विप्रवर्य। एतादृशेनानुभवेन शिष्ययुक्तस्सन्
स्वानुभवस्थितिन्दर्शयति। नहि बन्धपदन्नहि मोक्ष पदं नहि पापपदं नहि
पदम्। नहि रिक्तपदन्नहि पूर्णपदं किं रोदिषि मानस सर्वसमम्।
अहो अहन्नमो मह्यं दक्षो नास्तीति मत्समः।
असंस्पर्शशरीरेण येन विश्वञ्चिरन्धृतम्।
मयिसुखबोधपयोधौ महति ब्रह्माण्ड बुद्बुदसहस्रम्।
मायामयेन मरुता भूत्वा भूत्वा पुनस्तिरोधत्ते।
हव्यमहं कव्यमहं हेयोपादेयभावशून्योऽहम्।
हरिरहमस्मि हरोऽहं विधिरप्यहमस्मि कारणन्तेषाम्।
धर्माधर्ममयोऽहं धर्माधर्मादिबन्धरहितोऽहम्।
धार्मिकजनसुलभोऽहं धन्योऽस्मि धातुरादिभूतोऽहम्।।
मन्योऽहमस्मि महताम्मन्दमतीनाम्माननीयोऽहम्।
मद मान राग मोहित मानस दुर्वासना दुरापोऽहम्।
नाहन्नमामि देवान् एते नमस्यान्ति च नित्यम्माम्।
मत्तः परतरो नास्ति चिन्मात्रोऽहं सदाशिवः।
किमिदं किमस्यरूपं कथमिदमुदभूदमुष्य को हेतुः।
इति न कदापि चिन्त्यम्। चिन्त्यम्मायेति धीमता विश्वम्।
गुरुणैव नावा प्राक्तनभाग्यानुकूलमारुतेन।।
दुस्सहदुःखतरङ्गोत्तुङ्ग संसार सागरोत्तीर्णः।
शरणन्नहि मम जननी सुतो न सोदरश्चान्ये।।
परमं शरणमिदम्मे चरणम्ममम्मूर्ध्नि देशिकन्यस्तम्।

आस्ते देशिकचरणन्निरवधिरास्ते मदीक्षणे करुणा।।
आस्ते किमपि तदुक्तं किमितःपरमस्मि जन्मसाफल्यम्।।
इदं ज्ञानं परं श्रेष्ठं सतां सम्मतमादरात्।
यश्शृणोति च मेधावी स मुक्तो नात्र संशयः।

इतिश्रीपरमहंसपरिव्राजकाचार्य
श्रीमत् शंकराचार्यविरचितबालबोधसङ्ग्रहस्समाप्तः।

******

శైవ దండకములు
ŚAIVA DAṆḌAKAMULU

Ed.,
Dr M.PRABHAKARA RAO



ORIENTAL RESEARCH INSTITUTE
SRI VENKATESWARA UNIVERSITY
TIRUPATI

PREFACE

It is needless to say that Daṇḍakaṃs occupy a prominent place in the devotional literature of Hinduism. There are so many unpublished Daṇḍakaṃs in Telugu literature written on Palm-leaf and Paper manuscripts which are deposited in the S.V.University Oriental Research Institute Library. They may be classified broadly under four categories:

1. Śaiva,
2. Śākta
3. Vaiṣṇava and
4. Miscellaneous

Among the Śaiva sect various Daṇḍakaṃs on different deities may be identified such as Vighneśvara, Śiva, Vīrabhadra and Śarabheśvara and Sthaladevatas like Śrīkālahastīsvara etc.

With regard to Śāktadaṇḍakaṃs, Purāṇic goddesses like Śakti, Devi, Kanakadurga etc., and grāmadēvatās (Village goddesses) like Aṃkamma, Deśamma etc.

Regarding Vaiṣṇava Daṇḍakaṃs, Viṣṇu as presiding deity and among his ten incarnations (daśāvatāras) especially Rāmā and Kṛṣṇa, may be made a special mention and especially such as Rukmīnīnātha, Raṅganāyaka and Vēṅkaṭeśvara etc., may be enumerated.

As the Śaiva sect glorifies the composite deity viz., Śarabheśvara, where as the Vaiṣṇava sect highlightes the

composite deity called Narasimha. Dandakams praising both these deities are available

Other deities like Sūrya and Hanumān etc., are euologised in separate Dandakams. Devotees of Krsna like Akrura and Rukmini are praised in some Dandakams. Ramanuja Dandakam may be made a special mention which glorifies Acaryabhimana in the Srivaisnava tradition.

Among the miscellaneous Dandakams, Tittu Dandakam, Tirunalla Dañjakam, Bhogini Dandakam, Bhallana Dandakam, Pogāku Dandakam, Rājamahendrapura Mohana Dandakam, Vidyavati and Rupavati Dandakams may be mentioned.

All these Dandakams, are duly edited and published serially from this issue and in the forth coming issues of this Journal under Texts and Studies and will be brought out in a book form finally with critical introduction and notes.

TIRUPATI
2-10-2001 -M. PRABHAKARA RAO

విషయసూచిక

విఘ్నేశ్వర దండకము
VIGHNĒŚVARA DAṆḌAKAMU

[Text edited with the collation and comparision of two palm-leaf manuscripts bearing the Stock Nos. D 2012 and D 2013 deposited in the S.V.U. Oriental Research Institute Manuscripts Library]

శ్రీ పార్వతీపుత్ర! లోకత్రయ స్తోత్ర! సత్పుణ్య చారిత్ర! భద్రేభ వక్త్రా! మహాస్థూల గాత్రా! కాత్యాయనీమోద సంభూత! స్వామీ! సిద్ధివిఘ్నేశ! నీపాదపద్మంబు లున్నాభియు న్నొప్పు కంఠంబు, నీమోము, నీ మౌళిబాలేందుఖండంబు, నీదు కన్గవల్ యందంబు, నీ పెద్దతొండంబు, నీ యేకదంతంబు, నీ నాల్గుహస్తంబులన్ జూచి, నీ కుఠారంబు దర్శించి, సంప్రీతితో మ్రొక్కి, శ్రీగంధ మక్షింతలున్, జాజులున్, మల్లెలున్, మొల్లలున్, కడునమ్మంచి చామంతులున్, చంపకంబుల్, తెల్లగన్నేరు లున్నొజ్జ దాసాను లున్, పొన్నలుం బొగడలున్నెల్ల దూర్వంబులందెచ్చి, పూజింతు విఘ్నేశ్వ రా! నీకు టెంకాయ లున్నారటి పండ్లున్ మహామంచి నేరేడుబండ్లున్, రేగు బండ్లున్నిక్షుఖండంబులున్, వడల్నేతిగారెలున్, బూరెలున్, తగన్మోగున ప్పాలు, నొబ్బట్లు, కుడుములుండ్రాళ్లు, గుగ్గిళ్ళు, చిమ్మిలిం దేనెయుం జొక్కపూజక్కెరల్ జున్నుఁబాలన్నంబులుం బాయసంబుల్ పప్పుయు న్నొప్పుగాఁదెచ్చి నీకున్ సమర్పించి నిబ్భంగి సాష్టాంగదండ ప్రణామంబుఁ గావించి నేమ్రొక్కెదన్ విఘ్నేశ్వరా! నిన్నుఁబూజింపకే నన్య దైవం బులంగొల్చుటల్ కాంచనం బొల్లకే యిన్ముదాఁగోరు చందంబుఁగాదే! అన్ని దైవాలలో కెల్ల మున్నుగా నిన్నె ప్రార్థించెదన్ నన్నుగాపాడి రక్షించు ఓ భక్త మందార! ఓ సంతతాధార! ఓ నిత్యనిర్వాణ! లక్ష్మీశ, వాణీశ సంస్తుత్య గీర్వాణ! ఓలోక రక్షామణీ! భానుకోటి ప్రకాశా! వాగీశ! శ్రీ వాగమాంబాపురీవాస! నా కోర్కెలీడేర్చి ప్రత్యక్షమై నిల్చి నన్ బ్రోవుమీ శ్రీమద్గణేశా! దేవదేవా! నమ నమస్తే నమస్తే నమః

విఘ్నేశ్వర దండకము

GHNEŚVARA DAṆḌAKAMU

[Text edited with a solitary palm-leaf manuscript bearing the Stock No. 6786 (b) deposited in the S.V.U.O.R.I. Library]

శ్రీమన్మహాదేవతారాధ్య విఘ్నేశ్వరా! దృష్టవిఘ్నాంధకారార్క! ఓ సోమ సూర్యాగ్నినేత్రా! ఉమాపుత్ర! ఓ సర్వసిద్ధి ప్రదాతా! జగన్నేత! మద్వాణివై నిల్చి రక్షింపుమీ! మిమ్ము నెంతున్ దలంతున్ సదా దేవదేవా! రాక్షసుల్ యాజిలో చండ బాహా సముద్దండ తేజో వపుస్నిగ్ధతన్ బేర్చగా హవ్య కవ్యాదులెల్లన్ భయభ్రాంతులై పారగా చెండవా! ఘోర జీమూత రూపంబున న్నిన్ను మార్కొన్నచో కొట్టవా! తూలివై చెండవా! శూలివై నీవు మాతంగకేళిన్విదారించవా! దేవ! భూదేవ! వైవాహికా శిల్పకారంభ వాణిజ్య విద్యాధ్వరాగ్ని ప్రయాణ ప్రవేశంబు లన్నిత్యమున్ శుక్రవారంబునన్ పైడిచే వెండిచే తామ్ర పాషాణ దారుమృత్తికాంగంబులన్ యెవ్వారు లెల్లప్పుడున్ నిన్ను పూజింతురో ఏకదంతంబునన్ భూధరంబున్ విశాలాక్షమున్ మౌంజి యున్ నాగయజ్ఞోపవీతంబు బాలేందు మౌళీ విలాసంబునున్, కర్ణ చామీకర ద్వంద్వమున్, వజ్రపాశాంకుశా మోదకంబుల్ కరంబులందున్ ఖిన్నదంతా! చిత్రరత్నావళీ విచిత్రాంగమున్ మత్తమాతంగ వక్త్రంబు శుక్లాంబరంబున్, ప్రసన్నత్వమున్, వామనత్వంబుమన్ గల్గి నాస్వామి! మీ సేవకుల్ వస్త్ర గంధాక్షతాలంకృతున్ జేసి శ్వేతార్కమున్ రేలయున్ జమ్మియున్ తుమ్మి బిల్వంబులున్ చంద్రకాంతంబు పున్నాగమున్ భృంగ రాజం బపామార్గమున్ సింధువారంబుమవ్ కర్ణికారంబు గోరంట రేగువ్ మధూకంబు బంధూకమున్ జాజి దాడింబయున్, హేమమున్, పాటలం బాడగమున్నఁబూజించి యా మీద దామర్లునుం బారిజాతంబు పంపంగి గేదంగి బల్వన్నె చామంతులు వ్మల్లెలు వ్మొల్లలున్ పంచదూర్వాలచే ధూపదీపాది రాజోపచారంబులన్ మిమ్ముఁబూజించి మీసన్నిధిన్ బాలరంభాదళంబందు పచ్చళ్లు, రాజాన్న మున్, బప్పు వాజ్యంబు శాకంబులున్నానబాల్ పండ్లు టెంకాయలున్ బేడ

లున్నిక్షు ఖండంబు, లుండ్రాళ్ళు, లడ్డులు న్నిడ్డెనల్, పాయసాల్గారెలున్, బూరెలున్, ఫేణి సోమోస లొబ్బట్లు, మణ్ణుంగులున్ యుక్కెరల్ చక్కెర త్తేనియల్ పాన కాల్ పాల్మీగడల్ వెన్నెయున్ జున్నునుం చల్మిడిన్ మీకు నైవేద్యమర్పించి తాంబూలమున్నెట్టి గుంజిళ్లతో గూడ విద్యార్థులర్థార్థు లుద్యోగవంతుల్మహా శాంతులత్యంత సంకల్పసిద్ధుల్ జగన్మాన్యులైనారు మీ పూజసామాన్య మా!

కశ్యపాత్రేయ వాసిష్ఠముఖ్యుల్ హరిహరబ్రహ్మ లింద్రాది దిక్పాలకుల్ పూర్వగీర్వాణులా యక్షగంధర్వులా సిద్ధ విద్యాధరుల్ కిన్నరుల్ మునువు లాదిత్య చంద్రుల్ హరిశ్చంద్ర రామాంబరీషాదులున్ మున్ను పూజింపగా నున్నవారెంతయో బాలచంద్రోత్తమాంగా! దయాసాంద్ర! యాబ్రహ్మ పూజించిగాదా శతానందుఁడయ్యెన్! బలారాతి పూజించి వజ్రి యయ్యెన్! దామోదరస్వామి పూజించి లక్ష్మీపతయ్యెన్! ధరిత్రీధరంబా రథాంగంబులే చంద్రసూర్యుల్ హరే బాణ, మామేరడేవిల్లు కాకోదర స్వామియే నారి, వేదంబు లశ్వంబు, లా సారథే బ్రహ్మగాగన్ పురంబుల్ జయించెన్! పురారాతి మీయయ్యె బొజ్జయ్య యుగ్రాజిలోనన్ కుఠారంబునన్ కార్తవీర్య క్షమాపాలు ఖండించడా! జామదగ్న్యయ్య మీపూజచే వామనున్ వేడి బంధించిమించెన్ గజోన్మూలియై రాహువున్ కేతువున్ గొట్టడా!

తొల్లి మీ పూజచే శంభు మెప్పించి యుద్యజ్జటా భారగంగన్ కనద్దివ్య వీచీ తరంగన్ కృపాపాంగ భాగీరథిన్ ఉర్వికిన్ దేడె!

అయ్యైంద్రసౌధంబులోనన్ ఖగేంద్రుండు దివ్యావళిన్మించి నాగంబు లన్నెంచి ఘోరాగ్నులన్నార్చి శౌర్యోన్నతిన్పేర్చియంతన్ సుధాకుంభమౌలిన్ భుజారంభ ఖేలన్ మహాశూరుఁడై తెచ్చి తానీయడా! పన్నగేంద్రున్ ద్విజిహ్వా ఖ్యునిన్ జేయఁడా! కోరిమీపూజచే నైషధుండా కృతాంతాగ్నివార్ధీశ శక్రా

దులున్ మెచ్చ వైదర్భిఁబెండ్లాడడా! మేలుగా వింధ్యశైలంబు గర్వంబు సృక్కించడా! కుంభజుండాదివాతాపి నాయిల్వలుంబట్టి జీర్ణించఁడా!

మిమ్ము పూజించి సేనానియౌత్తానపాదుండు యా విష్ణు సాయుజ్యముంబొందె! కిష్కింధలో దుందుభిన్ గెల్వఁడా వాలి ?! మీ పూజ చే రోమపాదుండు యా యప్సరస్త్రీలచే ఋష్యశృంగయ్య రప్పించఁడా! పార్థుఁడు ద్యద్భుజారంభ సంరంభియై శూలి మెప్పించఁడా! వార్ధిబంధించి శ్రీరాముఁడున్ రావణుంద్రుంచడా! ధర్మజుండాజి కౌరవ్యులన్నొంచడా!

మిమ్ము పూజించి కంసారి లీలన్ బదార్వేల స్త్రీలన్ బెండ్లాడడా! మొన్న నావిక్రమార్క క్షమాపాలుఁడా యింద్రు మెప్పించి ద్వాత్రింశత్పుత్రికల నొప్పు సింహాసనం బెక్కడా! మిమ్ము పూజించి యద్వైత కైలాస శైలంబులమ్మన్న చేర చోళేంద్ర పాండ్యక్షమా పాలకుల్ మెచ్చ ఘోషించరా!

కార్యసిద్ధియౌ మీ పూజ యెవ్వారికిన్ శాకినీఢాకినీ భూత భేతాళ మంత్ర ప్రయోగాలకున్, రక్షదిగ్బంధనోపాయ వారాంగనారాజవశ్యంబు, మీ పూజ, యా గండ భేరుండ హర్యక్ష శార్దూల భల్లూక నాగాళి వాకట్టు! మీ పూజ యారంగతీరంబునన్ కోటి కోట్యశ్వ మేధంబులున్ సేయఁగా నే ఫలం బాఫలం బిచ్చు!

మీ పూజయుం జేయఁగా నన్నదానంబు సద్భక్తితో జేయఁగా నే ఫలంబాఫలం బిచ్చు! మీ పూజ యా బ్రహ్మయున్, విష్ణువున్, శంభుండున్ ద్వారకాయోధ్యకేదార తీరంబులన్, ఢిల్లీ కొల్లాపురీ హేమకూటంబులన్, కాశిలో, కంచిలో చేర చోళాంధ్ర దేశంబులన్ సర్వ విద్యా విశేషజ్ఞులై భోగసౌభాగ్యవిస్ఫూర్తిచే మింతురే, మోక్షమున్ గాంతురే!

కోరి యల్లూరి సిద్ధేశ్వరస్వామి నీవైనచో బొజ్జ విఘ్నేశ! యిద్ధాత్రి వేదంబులంబోనిధుల్ సప్తశైలంబులున్నన్ని నాళ్లున్ దిగ్దంతులున్ కూర్మము న్నుండు నందాక నాచంద్రతారార్కమై నిల్చు నీ దండకం బౌర! నీ పేరుగా పోతయా మాత్యసింగంబు నీకిచ్చె పార్వతీనందనా! మర్త్యులెవ్వారు నీ దండకం బర్థి వర్ణించినన్ వ్రాసినన్ విన్ననున్ జదివినన్ ఆయురారోగ్యముల్ భోగభాగ్యంబులున్ చామరాందోళికా ఛత్రముల్ పుత్రులన్నిచ్చి రక్షించు మా దేవదేవ! నమస్తే నమస్తే నమస్తే నమః!

శివ దండకము

ŚIVA DANDAKAMU

[Text edited with the collation and comparision of three palm-leaf manuscripts bearing the Stock Nos. D 1977, D 2025, D 2026, de- posited in the S.V.U.Oriental Research Institute Manuscripts Library]

శ్రీ కంఠ! లోకేశ! లోకోద్భవ స్థాన! సంహారకారీ! పురారీ! ముకుందప్రియా! చంద్రధారీ! మహేంద్రాది బృందార కానంద సందోహ సంధాన పుణ్యాస్వరూపా! విరూపాక్ష! దక్షాధ్వర ధ్వంసకా! నీదైన తత్త్వంబు భావించి ప్రధానంబు కర్మంబు, విజ్ఞాన మధ్యాత్మయోగంబు, సర్వక్రియా కారణంబంచు నానా ప్రకారమ్ములన్ బుద్ధిమంతుల్ విచారించుచున్ నిన్నె భావింతు రీశాన! సర్వజ్ఞ! సర్వేశ్వరా! నిర్వికల్పప్రభావా! భవానీపతీ! నీవు లోకత్రయీ వర్తనంబున్ మహావాయు సోమాగ్ని తోయంబులన్ జేసి కావించు సంసార చక్రక్రియా యంత్రవాహుండవై తాదిదేవా! మహాదేవా! నిత్యంబు యోగస్థితిన్ నిర్మలజ్ఞానదీప ప్రభాజాల విధ్వస్తసంసార మాయాంధకారుల్ జితక్రోధరాగాదిదోషుల్ యతీంద్రుల్ భవత్పాద పంకేరుహధ్యాన డిండీరధారానుభూతిన్ సదాతృప్తులై నిత్యులై రవ్యయా!

భవ్యసేవ్యా! భవా! భర్గ భట్టారకా! భార్గవాగస్త్య కుత్సాది నానామునిస్తోత్ర సంజీవదానా! లలాటేక్షణోగ్రాగ్ని భస్మీకృతానంగ! భస్మానులిప్తాంగ! గంగాధరా! నీ ప్రసాదంబునన్ సర్వగీర్వాణులున్ సిద్ధసాధ్యోరుగేంద్రుల్ సురేంద్రాదులున్ శాశ్వతైశ్వర్య సంప్రాప్తులై రీశ్వరా! విశ్వకర్తా! సురభ్యర్చితా! మాకు రభ్యర్చితంబున్ ప్రసాదింపు కారుణ్య త్రైలోక్యనామా! మహా దేవదేవా! నమస్తే నమస్తే నమస్తే నమః

ఈశ్వర దండకము
ĪŚVARA DAṆḌAKAMU

[Text edited with a solitary palm-leaf manuscript bearing the Stock No. D 2027 deposited in the S.V.U. Oriental Research Institute Manuscripts Library]

శ్రీ దివ్యమూర్తీ! జగద్రక్షవర్తీ! పరబ్రహ్మరూపున్! పరజ్ఞాన దీపున్! విషజ్వాల భక్షున్! ఋషిస్తోమదక్షున్! వరన్నీల ప్రశస్తున్! త్రిశూలైక హస్తున్! నిజధ్యానలోలున్! గజాచర్మచేలున్! శివస్ఫూర్తి కామున్! విరూపాక్షభీమున్! విశాల త్రినేత్రున్! ధనాధీశమిత్రున్! అపర్ణా తపోతీవ్ర దీక్షాపరీక్షా నిష్ఠాగరిష్ఠున్ శాంబరీ బ్రహ్మచారిన్! సదానంద వాహున్! మహాజాను బాహున్! రజతాద్రిగేహున్! మునిస్తోత్ర పాత్రున్! మహాసత్త్వసంధున్! సదానంద వంద్యున్! సదావేదవేద్యున్! సురద్దేవతాద్యున్! పరంజ్యోతి నీశున్! లసద్వ్యోమకేశున్! పురారీ మహేశున్! భవద్దోషనాశున్! శివున్ లోకవ్యాప్తున్! జగన్మోహనాకారు లోకోపకారున్! ప్రభాకారు! దారుకావనీ విహారు! ధీరు! సద్భక్తమందారు! సందాపహారున్! హిరణ్యాద్రి ధీరున్! అరణ్యాగ్నినేత్రున్! హరున్, వా త్రిశూలున్, కురంగేక్షణల్ చూచి కాంక్షించి, కీర్తించి, మోహించి, ఊహించి, యీ మోహనాకారు డిచ్చోట కెచ్చోటనుండిన్

ప్రవేశించెనో కాక, దేవేంద్రుఁడో, చంద్రుఁడో, లేక కందర్పుఁడో, చూడ గంధర్వుఁడో యంచు భావించు నా రీతి నొక్కొక్క నారీ శిరోరత్న దృగ్దృశ్య మా తీరు నారూపు వీక్షించు కొమ్మంచు నట్లుండగా, సిగ్గెందుకమ్మా! వరుంజూడరమ్మా! విచారించు కొమ్మా! యితండే! హరుండే! ఘనుండే! శివుండే! సునాసీరసూనున్ కృపంజూచినాడే! ప్రసూనాస్త్రు శిక్షించి రక్షించినాడే! హరుండంతవాడే! శరంబందు లేడే! కుబేరుండు జోడె! మఱి, న్ముక్తిమార్గంబు, నైశ్వర్యంబు వీడె! శిరంబందు కేల్మోడ్చి నుతుల్ సేయ లేరె! కరింగీటడంచె! కరితోలు జుట్టె! సదాభూతి బొట్టె! త్రిలోకంబులిట్టె! ఇతండెక్కు పెట్టె! విడన్నాడవద్దే! వితండంబు వద్దే! సగంబందువేమె! మొగం చందమామె! సామేని యాసామి! తగున్నీకు యేమె! అన్నా! అనంగున్ విదారించెనే! దైత్యులంద్రుంచెనే! దుష్టులన్నొంచెనే! నీవు మోహింపగా నతఁడు భాషించునే! వలపు సిద్ధించునే! లీలఁదేలించునే! నాతి నీ మాట మెచ్చున్! నినుంగోరి వచ్చున్! భూపురం బెక్క వచ్చున్! కాపురంబుండవచ్చున్! తగన్నీకు నిచ్చుంగదే చాలమేలున్! కృపంజూచి యేలున్! నినుం జూచి సోలున్! సురల్ యెప్పుడుం గొల్తురే యంచు గోర్కుల్ పిసాళింప నిట్టూర్పుతో నుండ కందర్పుఁడున్ నేర్పుతో పంచబాణంబులన్ వేయగా,కోయిలల్ కూయఁగా, తుమ్మెదల్ మ్రోయఁగా, వెన్నెలల్ కాయఁగా, కాంత చింతాపరంబంతయున్ వింతగా జారగా, కాంతారవాసంబునున్నీగి, ఏకాంతవాసంబుకున్ వేగి, భావశబలంబుతో ఖిన్నయై, విరహవేదనలతో ఖిన్నయై వన్నెలుంజిన్నెలుదఱగి, సొమ్ములం బెట్టకే, అన్నమున్ గోరకే! అన్యులం జూడకే! అభవు ధ్యానంబులో మున్గి వెలి చూపుఁచూడకే! సారంపుధర్మమున్ అంతర్యాగంబుగాఁజేసి బాహ్యంబుస్మరింపకే! పెనగొన్న రుద్రాక్షహారంబులన్ జిక్కుదియ్యకే! తాంబూలమున్ వెయ్యకే యుండ, చెలుల కంతంతకున్ భీతి వాటిల్ల యంతకుండానయిడినట్లుగా కంటికిన్ కూరుకే రాదుగా, చిలుకలే పాడగా, "నాతి! యారీతి పార్వతీపతి నీ బిలిచి రాలేదుగా, పరవశించిన నీకు

పరమశివు రూపురేఖల్ మొగంబందు గట్టినా!" యన, "వట్టి రవ్వ సేయకురె! ఇందువదనలారా! యిందురాడా, చంద్రశేఖరుండన, చూచి సేవింతునే! చాల ప్రార్థింతునే! గంధపుష్పంబు లన్నిత్తునే! విందుగావింతునే! ప్రాయంబునన్ వుంటె మేలెక్కడైనానుకద్దా! నసుం బ్రాణనాథుఁడౌనసం చనవద్దా! అతనుం డతలాకుతలంబు సేయ నీతను మోహ మెవ్వారికిం జూపితే, వారికిం జూడముద్దా! అక్కటా! యింత పొద్దాయె రండు! రండో! యనంచున్ ఆయెగా, వట్టి రచ్చాయెగా, యెందు జొచ్చియున్ మచ్చుగాలించి నా మాట లాలించి సేవించగా, పంచబాణుండు చాలించు, అందెవేయగా కొంచకే, తాపముల్ మించగా, బ్రహ్మదేవుండు నా ఫాల మందిద్ది వ్రాసెనో, రట్టుగా జేసెనో, చూడ నా దివ్యమూర్తిన్ననుం గూర్పడే! కందర్పబాణాగ్ని చల్లార్పడే! హా విధీ! యంచు తానిక్కిజూచున్, మరిన్నేలవా శుకీ! యన్న కడుంజిల్కలున్ జేర వల్లికముల్ బల్కితే! శోక పరిదీనతన్ మానసంబున్ జారవేసుక దశావస్థలం జిక్కి, యీలాగు డోలాయమానంబుతో నుండగా జూచి తల్లియేతెంచి, "చల్లని నా తల్లి! యీలేమి నీకేలె! భూవల్లభులె వచ్చి విత్తమున్ కొల్లగా దెచ్చిరే! చేరగా వచ్చిరే, వారిందగంజూడుమా! లెస్సగా గూడుమా! నీ తోడి కోర్కులన్నింటియుం గూడి దెచ్చిరే! ఎక్కుడై నిక్కుచున్ వుండగా కానవే! ఈ బుద్ధులన్ మానవే! నీవు మాదానవే! వారకాంతా జనంబుల్ ఘనంబుల్ వినుంబోలరే! చూడగా జాలరే! అంబ! హేరంబ జనకుండు నీ మాటకున్ నీటుకున్ మారుమాటాడనేరడే! నాతిచే వింటి! నీవు ముక్కంటినిం గోరివావంటి! అదే లెస్స త్రోవా! అతండెంత! తానొక్కండె! కాపురం బెక్కడే! కొండపై బండయున్ న్నొక్కయిల్లే! ఏమిటే కులంబు! చేతిలో లేడిపిల్లేమిటే! ఆ విల్లేమిటే! వనితరో! కంటె! వింత విల్లెక్కు పెట్టె! రాతి బాణంబుతో కొట్టె! కపాలంబు చేతబట్టె! మెడకు పాముచుట్టె! శివుండెప్పుడున్ భిక్షమే యెత్తున్! పత్నిమున్ యెత్తునే! కోరితేలాగు వీనిన్! పరమమాహేశ్వరాచార సందోహ సంధాన భక్తాళికంటెన్ దొడ్డవాడేమి!

దీనులంగావ నెవ్వారికింభరమే! యంచు, నుపాలంభింపఁగా ఉదాసీనతన్ జూపి, "నా ప్రాణనాథుండు యీవీధి కేతెంచె, యే నోములన్ నోచితో తెలియదింకన్, చూచెనను ప్రేమతో నా ప్రాణంబు లేచివచ్చెన్, వాలాయమునొక్క దేవాలయంబందు శ్రీరాముపల్లీ పురస్వామి గూర్చుండగా, జూచి, సాష్టాంగదండ ప్రణామంబులంజేసి నీలకంఠా! నమో పార్వతీశా! నమో పాపనాశా! నమో దేవతాచక్రవర్తీ! భవదంఘ్రి ద్వయం బుకున్ విన్నపంబయ్యా! మా కన్యకారత్నము మిముంజూడ మోహించి యున్నది. మా యింటికిన్ వచ్చియుం, పువ్వులం దెచ్చియుం, నవ్వులన్ దేల్చియుం కోమలిం జూడుమా! తప్పులన్ మన్నించుమా! దర్పమున్ దూలించుమా! కందర్పునిన్ పాలించుమా! కపర్ది! నాతి నీ మీది ప్రోది జేసుక యున్న వేచింతలుం, జేష్టలుం వింతగాదయ్యా! ఆ యింతి సౌందర్య మింతంతగాదయ్యా! ఆ కన్నులేమి! పలువన్నెచిన్నెలేమి! తే నవ్వులేమి! చక్రవాకంబులన్ బోలు మొలక చన్నులేమి! పన్నగంబంటె నూగారు! ఆ మోముతీరుల్ తగుంజందమామె! తామరలె పాదములు, సామజంబెనడల్, విరహకృశానులేశమే నడుము, నీల మేఘంబులంబోలు నా కుంతలంబుల్, దయంజూడుమా పిన్నదానిన్! వినోదించుమా, నుతుల్ సేయగా! ఆ యింతిగేహంబుకున్ వచ్చి చాలనెవ్వగనుండు నా బాల కందర్ప బాణాగ్ని చల్లార్చి, చౌశీతిబంధంబులన్నేర్పి, నవ్విశాలాక్షినిన్, లీలదేలించి సంతోష చిత్తంబుతో నున్న గంగాధరా! యెప్పుడున్ భక్తులంగాఁచి రక్షించుమీ దేవదేవా! నమస్తే నమస్తే నమస్తే నమః.

వీరభద్ర దండకము

Vīrabhadra Daṇḍakamu

[Text edited with the collation and comparison of three Palm-leaf manuscripts bearing the Stock Nos. 6786, D. 2016, D 2017 deposi- ted in the S.V.Univesity Oriental Research Institute and Manuscript Library, Tirupati.]

శ్రీమన్మహాదేవదేవుండు, శ్రీ నీలకంఠుండు, కారణజన్ముండు, కాలాగ్ని రుద్రుండు, ఫాలాగ్ని నేత్రుండు, ప్రస్వేదగాత్రుండు, జటాసటాలుండు,నిటలోద్యత్ భ్రుకుటీ తాండవార్భటీ చలిత దిక్కైలాసుండు, తన తోడి లాస్యమ్ము చేయు సతీదేవి కళేబరమ్ము కైబూని కరాళనృత్యము చేయు కాలభైరవుండు, ఘోర రక్తాక్షుండు జటాజూటంబు వ్యోమంబు నిండారగా, అపస్మారంబునున్ ద్రొక్కి జటనొక్కదాని పెకలించి ధరాస్థలిపై గొట్టి రౌద్రభీకర మహామూర్తిని సృష్టించి ఓ వీరభద్రా! మహారౌద్రావతారా! వాయువేగ, మనోవేగంబునన్ నీవు దక్షయజ్ఞంబునన్ జొచ్చి విఘ్నంబుగావించి, యా దుష్టుండు దక్షుణ్ణి శిక్షించి, తలద్రుంచి యజ్ఞంబు భగ్నంబుగా విధ్వంసంబు గావించి శీఘ్రంబుగా రమ్ము పొమ్మంచు బనుపన్ నా వీరభద్రుండు, వీరావతారుండు చురకత్తి, బాణంబు, శూలంబు, చక్రంబు, కరవాలు, చేకత్తి, ఖడ్గంబు, జంభారి బిరుదాంకపెండెంబు, మెఱపేటి భల్లంబు, ముసల, పట్టిస, ముద్గర, భిండివాలంబు ఘోరంబుగా ధరించి దక్షయజ్ఞవాటికన్ జొచ్చె; నాలోన దక్షుండు క్రోధి తాక్షుండు దాఁజూచి, "ఎవరోయి నీవెవరు ?. మీరాజు పేరేమి? ఏరాజ్యమేవూరు ? నీవుండు తావేద ? నీతల్లి పేరేమి ? నీతండ్రి పేరేమి ? నీపేరు యేమందురోరోరి? ఇచ్చోట రారాదు పోరోరి?" యని దక్షుఁడాడంగ నామాటలాలించి ఓరోరిదక్షా! నన్నెఱుఁగవా నీవు ? నే వీరభద్రుండ, అపరశరభావతారుండ! శలభంబు అగ్ని కుండంబులో భస్మమౌ రీతి నిన్ను భస్మంబు జేయుమని పురహరుడు మాతండ్రి పుత్తెంచె వేగంబ, ఓరోరి

దక్షుండ! రక్షకుండెవరోయి నీకింక! జగద్రక్షులైన నాదు జననీ జనకులన్ దాక్షాయణీ ఫాలాక్షులన్, విశేషించి నీదు సుతా జామాతలన్ యుపేక్షించి విరూపాక్షు కోపానలజ్వాలకున్ యింధనంబవైతి, పక్షపాతంబునన్ నీ యక్షగంధర్వ నీ బంధువర్గంబు నీమెచ్చుయల్లుండ్ల నీవిచ్చగా దెచ్చినన్ మెప్పొందునా ? ఓరోరి దక్షుండా! తుచ్ఛుండ వినుమురా మామాటలున్ మాతంత్రి వేదంబు, ఓంకార నాదంబు, నాదమే శరీరంబు, పంచాక్షరీ మంత్ర పవిత్ర స్వరూపంబు, కాదన్న నరకంబు, ఔనన్న మోక్షంబు, బ్రహ్మ విష్ణుల్ బహుదేవతాదుల్ వేదంబులందున్నచో మాతంత్రి రుద్రునికిన్ గల్గు స్థానంబు వీక్షించలేదా? ప్రజాపతివిగాన పాల్మాలినావో? అల్లుడేకదయని అలుసు చూపినావో! విష్ణువే యజ్ఞమని, యజ్ఞమే విష్ణువని వేదంబు వాక్రుచ్చుచో మఱి, దక్షిణాగ్నిలో వేల్చు హవ్యంబు, నా పురోడాశంబు ఫాలాక్షుభాగంబకాదే! త్రేతాగ్నులందున్ ఒకదాని కాదన్నచో యజ్ఞంబు తలక్రిందు గాదే! దక్షత్వంబు లోపించె నోరోరి దక్షా! నీదు యజ్ఞంబునందున్! రుద్ర హీనాధ్వరంబు సర్వథా నిష్ఫలంబు! ఇది ముమ్మాటికి సత్యంబు! వియ్యమందినచోట వినయంబునన్ బోక క్రొవ్వెక్కి కయ్యంబునకు కాల్దువ్వినావే ? శివుని పూజించువారు పాషండులని శపించునా మీ భృగువు? అరుద్రాకమైన నీ యజ్ఞంబున పాల్గొన్నవారందరున్ పాషండులే పొమ్ము మూర్ఖా! జగజ్జనని శివమహాదేవుని ధర్మపత్ని దాక్షాయణీ దేవి యోగాగ్ని దగ్ధంబకాఁచేసి బ్రహ్మహత్యాపాతకంబు చుట్టుకొనెనీకున్, నీదు విపరీత, వికృత బుద్ధికిన్ ఓ తుచ్ఛ! శిక్షగా ముక్కు జెక్కింతునో! పండ్లు పీకింతునో! గుడ్లు దోడింతునో! చెవులునులిపింతునో! రొమ్ము గుమ్మింతునో! నొడలు రాయింతునో! ఉరులు దీయింతునో! ఝరుల ద్రోయింతునో! బ్రహ్మ విష్ణుల్ సూర్యేందులింద్రాది గీర్వాణులున్ నా కడ్డమా! నన్ను వీవెఱుగవో, తలపొగరుచే కనుపొరల్ గ్రమ్మి, అధికారరోగపూరిత బధిరాంతకుండవై తగవు పాటించక, తగునని తగదని తరచి విచారించక, తగరు పెనుగొండను ఢీకొన్న రీతిగా ఢీకొని ఘోరాపరాధివైతివి, నీకు పోగాలంబు దాపురించెనని

దక్షున్ సమీపించి కోలా హలా ఖీలమై హల్లకల్లోల జాలంబు గావించి, జోడు విజ్జోడుగా, కురుల్ వీడియాడంగ, వోరోరి దక్షా! యింతలో యెంత నీచలంబు నీపంతమున్ జెల్లె నిక చూడు, నీ గొంతునుం దున్మి నీహోమకుండంబులో వేల్తునో, వింతగా కత్తితో నీ శిరంబట్ల ఖండింతునో యంచు వికటాట్టహాసంబుతో లంఘింపగా నంత దక్షుండు తలవంచి 'దండంబు దండంబునో వీరభద్రుండ! అరివీరభయంకరుఁడ! నాపాలి దేవుండ! రోషభీషణ కోపాన లుండ! నీపాద పద్మంబుకున్ మ్రొక్కి సాష్టాంగదండ ప్రణామంబు గావించి సేవింతు నీతోడిపోరంగ నేనంత వాడన్ నన్నుమన్నించవే, మదింశాంతముబొంది దయంజూచి రక్షించు భూరిసింహాసనాధీశ! యేకఛత్రంబుగా, లోకప్రఖ్యాతిగా, దేశ విఖ్యాతిగా, నన్ను పాలించి రక్షించు ఓ వీరభద్రా! సముత్తుంగ రౌద్రా! ఓ భద్ర కాళీశ! కాలభైరవ! శరభ సాళువసదృశ! సకలదైవతస్తోత్ర! శంభువరపుత్ర! ఓ నిత్యకల్యాణ! ఓ సత్యసంకల్ప!నాతప్పు మన్నించి కాపాడి రక్షించు దేవదేవా! నమస్తే నమస్తే నమస్తే నమః

శరభేశ్వర దండకము
Śarabhēśvara Daṇḍakamu

[Text edited with a solitary palm-leaf manuscript bearing the stock No. D 2022 deposited in the S.V.Univesity Oriental Research Institute and Manuscripts Library, Tirupati.]

శ్రీకూచిమంచి పురాధీశావధీశుండు కేశేశ్వరస్వామి గౌరీసమేతుండు కైలాసశైలంబుపై మించి పేరోలగంబుండగా తారకారాతి యేతెంచి దండ ప్రణామంబు గావించి దేవా! పురారాతి మీచేతి జ్యోతిర్మయంబైన కంకాళ దండంబు దెవ్వారిదన్నన్, మహేశుండు పేవానితో విట్లనెన్, తొల్లి దైత్యాగ్ర

జుండా హిరణ్యాక్షు, డత్యుగ్రతంబేర్చి, విజృంభించి, పాతాళ భువనావ లోకంబునన్ జొచ్చి, నిర్భీతుఁడై నుగ్గుగాఁగొట్టి పీడించినన్ భీతులైపార, పాతాళ, భూలోక, నాకేశులెల్లన్ హృషీకేశునిన్ గానగాబోయి తారా జగ ద్రక్షకులగాంచి, యాదైత్యుబాధల్ వెసంజెప్పి తద్బాధవారింపవే! యన్న విష్ణుండు వారిన్ ప్రమోదంబునన్ దేల్చి "యేవాని శిక్షించెదన్ బొండు, మీరంచు, నృసింహుండుగా నుక్కుకంభంబునన్ బుట్టి యా రక్కసుంజంపి, తద్దేహ శల్యంబు భేదించి, తద్రక్త పానంబునన్ మత్తుఁడై, భీషణుండై జగంబెల్ల రక్షించుచందంబు బోనాడి రౌద్రాతిరేకంబు తోడన్ విజృంభించి దుర్మార్గుఁడై దుర్విచారంబునన్ సర్వసంహార కుండై చరింపన్, భయ భ్రాంతులై సిద్ధసాధ్యోరగాదిత్య గంధర్వ యోగీశయక్షమరేంద్రాదులర్థిన్ సుర శ్రేష్ఠునింగాంచి తత్కార్య మాద్యంతమున్ జెప్పనినన్ వారందరున్ గూడరా బ్రహ్మముఖ్యుల్ మముంగానగా నచ్చి మత్పాదభక్తిన్ ప్రణామంబునన్ కేలు ఫాలంబునన్ జేర్చి, "ఓ దేవదేవా! మహాదేవ! దేవశ! జటాజూట గంగాధర! సర్వజ్ఞ! సర్వాత్మ! సర్వేశ్వరా! వ్యోమకేశా! త్రిశూలీ! కపాలీ! కపర్దీ! పినాకీ! విరూపాక్ష! దక్షాధ్వరధ్వంసకా! నిర్వికారా! నిరాకార! నిస్సంగ! నిశ్శంక! నిర్యాణ! నిర్వాణ! నిశ్చింత! నిర్వైరి! నిర్వ్యాజ! నిత్యా! నిరీహా! నిరాలంబ! నిర్జాత! నిర్ణేత! నిర్మాత! నిర్విఘ్న మమున్ భయభ్రాంతులన్ కావవే" యంచు సాష్టాంగులై లేవకున్నన్ దయన్ బుట్టి యేమప్పుడున్" లెండు లెండోయి లెండంచు" చెప్పన్, వారందరున్ తమ్మున్ మదోన్మత్తుఁడై నార సింహుండు గావించు రీతెల్ల తెల్లంబుగా జెప్పినన్ వారి కభయం బొసంగి, మా పుత్రకున్ వీరభద్రున్ మహావీరధీరున్ సదాచార నేకాంగవీరున్ కటాక్షించి వేవేగ నీవేగి యా దానవారాతికిన్బుద్ధి రా జెప్పి రమ్మన్న ఆదివ్య తేజుండు "నే బోయి బోధింపఁగా చక్కఁగాకున్న నేనుక్కణంతుంగదా" యంచు మాచే ననుజ్ఞాతుఁడై పోయి, వీరాధి వీరుండు వేయిభంగులన్ నారసింహుంప్రబో ధించి, నెయ్యంబుగావించి, "నీకీ జగజ్జాలముల్ తూలంబో జేయఁగా పాటియే! బ్రోవఁగాగాక! నీకీ మృగాకార మొప్పారునే, దివ్యపంబుగా

కీయరణ్యంబు నీకుండఁగా బోలునే! తొల్లివైకుంఠమే గాక! నీ పౌరుషంబు భయదనాచారమే? వేదసారోక్తమై యొప్పు శీలంబుగాకంచు" యేర్పాటుగా జెప్ప, యా నారసింహుండు దానిట్లనెన్, "నాదృష్టికిన్ బ్రహ్మదేవేంద్ర దైత్యామరాదుల్ వడింబారుచున్నన్ భయంబింత లేకుండ నాముందట న్నిలిచి యీరీతినిన్ బుద్ధులన్ జెప్ప నీవెవ్వరన్నన్", "సర్వసర్వేశ్వరుండైన యా యాది దేవుండు నీదుర్జనత్వంబు వారింప నన్నున్ నియోగించినన్ వచ్చితిన్ బుద్ధిమంతుండవై యుండుమన్నన్" ప్రతాపించి ఫాలంబు నిక్కించి మోమెఱ్ఱఁగాఁజేసి, నేత్రంబులన్ అగ్నికీలల్ వెసంగ్రమ్మ, నత్యుగ్రుఁడై, కోర దౌడల్ వడిందీటు కొంచున్ విజృంభించి, "ఓరోరి! నాకన్న సర్వసర్వేశ్వరుండె వ్వడెవ్వండు? నా కన్న దానాది దేవుండదెవ్వాడు? లెస్సాయెనౌరా! యే యథేచ్ఛా విహారుండు హరుండెవ్వండు? నన్ను వారింపఁగా నంపదానెంత? నీననుం నిగ్రహించే టివాడంచు" మహోగ్ర ప్రతాపంబుతో సారెకున్ కోరలున్ నింపుచున్, కోరమీ సంబులన్ ద్రిప్పుచున్, కను గ్రుడ్లపై నిప్పులల్లాడ కాలానల జ్వాలలన్ గ్రక్కుచున్ హుంక రింపంగ తాజూచి, "కటకటా!, వీనికిన్ చేటు వాటిల్లెనే!" యంచు మావీరభద్రుండు దృష్టించివానిన్ సదాచారునింజేయఁగా బూని, వీడింతటన్ చక్కఁగాడంచు మా వీర భద్రుండు కోపించి యిట్లంచు "నీ కన్నులంగాన వంచున్" విభాళింపగాఁజూచి గద్దించి తానిట్లనెన్, "మత్స్య కూర్మావ తారాదులందున్ మహాదేవుఁడే నన్ను గాదా నియోగించినన్ చారు లీలాగతిన్ దేలి నిర్జించినా" నన్న, యా నారసింహుం డుదగ్రంబుగా నల్లతానలిగి యవ్వీరభద్రుండు, దృశ్యంబుగైకొన్న మానుష్య పంచాన నుండద్భు తోద్యస్ఫు లింగాంగుఁడై సింహనాదంబు శోభిల్లఁగా మిక్కిలిన్నిక్కి బ్రహ్మాండముల్ దాక, దిక్పాల కాదుల్ దలంకొంది యింకేది దిక్కంచు చింతింప, తన్మాత్రలోనంతరిక్షంబునన్ జ్యోతి ర్మయంబైన బింబంబునన్ అబ్జమిత్ర ప్రభాజాలు సంకాశమై యొక్కతేజో విశేషంబు పారన్ అప్రమేయ ప్రభావంబులన్ గానఁగా బుట్టి, "యాతేజ మాతేజమేగాని

వేఁబొందు గాదంచు"బ్రహ్మాదులత్యద్భుత క్రాంతులైలేచి, రోమాంచగాత్రం బునన్ సంభ్రమా మోహ సంపుల్ల నేత్రంబులానంద బాష్పంబు లం బొంది సానందులై భూతలంసబందు సాష్టాంగదండ ప్రణామంబులన్ వేలసంఖ్యన్ సమర్పించి, సద్భక్తితో మస్తకన్యస్తహస్తంబు లొప్పారుచున్ లేచి, యాధామమున్ జూచి -

"నమః కాలకాలాయ! కామాంగ దగ్ధాయ!!
నమో వీరభద్రాయ! కాలాగ్ని రుద్రాయ!!
లోకాధినాథాయ! నమో విశ్వకర్త్రే!!
నమోవిశ్వభర్త్రే! నమో విశ్వహర్త్రే!!
దక్షాధ్వర ధ్వంసకా! పాహి, పాహి!
త్రయైకాక్షాయ తే నమో!"

యంచు వేవేల రీతిన్ నుతుల్ సేయచుండన్, మహాతేజ మాకారమై భీషణంబై వడింగానగావచ్చె, పాదద్వయ ద్వంద్వయుగ్మంబు, బాహాసహస్ర ప్రభావంబులన్, పక్షద్వయ ద్వంద్వమున్, రత్నభూషావళీకాశ నీకాశ గౌరద్యుతిన్ స్వచ్ఛగాత్రంబు నుప్పొంగగా శారభంబై నభంబున్న చందంబు దేదీప్యమై, దివ్యమై, సేవ్యమై, అవ్యయంబై, జగద్వంద్యమై , విస్మయంబై ప్రకాశింపుచున్నట్టి యద్దేవతా సార్వభౌమప్రభా ధాళధళ్య స్వతేజంబుమన్ జూచి యానారసింహ ప్రభావంబు దాదూలి, ప్రద్యోత తమోభ్రాంత ఖద్యోతముంబోలె నెంతైన దాహీనమైయుండగా, దానవారాతినిం జూచి రౌద్రాతిరేకంబుతో మండి, సన్నద్ధుఁడై వ్యోమదిఙ్మండలంబెల్ల నిండారగా, బాహు పత్రంబులన్ ద్రచ్చి, పక్షంబులాలోల ఘూతక్రియం జెందఁగా, శారభేంద్రుం డహీంద్రంబునన్ ఖగేంద్రుండు మ్రింగంగ నేతెంచినట్లుగ్రతన్ వాయువేగాతివేగంబునన్ నభ్రమార్గంబునన్ భోరునన్ జొచ్చి, యిట్టట్టుగా హల్లకల్లోలమున్ జేయ గోత్రాచలంబుల్ వడంకంగ, జలరాసులేడుం భయంబంది ఘోషింప, భూమ్యాది భూతాష్టక వ్రాత దిగ్భ్రాంతి గావించి,

ఘూర్ణిల్లుచున్ వచ్చిఁ గుప్పించి, వీరాట్టహాసంబుతో, మేరుచందానమున్నన్ మూపుపై గుప్పునన్ వ్రాలి, యా శారభేంద్రుండు మహావీరుఁ డాభీలలీలన్ నృసింహుంబడన్ వైచి, రా దీసి, "పో! నీచ! నీచందమేమంచు" లోచేత, మోచేత, డాకాల, మోకాళ్లునుం గ్రుమ్మి మన్నించనన్, ఘ్రాణవక్త్రాంత రాళంబు నందుండి రక్తప్రవాహంబులున్ లుల్లకల్లోలమేపారగా, బాహుదండ ప్రచండ ప్రకాంతంబునన్, పక్ష సంఘాత విక్షేప ఘాతంబునన్, ఘోరఘోరాముఖోజ్జాల భూతంబునన్, దంతఘట్ట స్ఫులింగంబు లుప్పొంగి సింగంబులన్నెల్ల భంగంబుగాఁజేసి, యెత్తెత్తి మొత్తంబడన్ వైచి యీడ్చున్, జడల్ బట్టి మీసంబుతో నూచుచున్ వేళ్లతో వీడి రాదీసి, భల్లాగ్ర భాగంబునన్ జిల్లగా నెత్తి, గర్జితద్బాహు పాదూరు వ్యాళీప్రతీకంబునన్ గట్టి, చలచ్చలిత కేశంబుతే ముద్దగా గట్టి, సప్తార్ణవీతోయ మధ్యంబులో ముంచి, ముంజేతి యాలోపడిం ద్రిప్పి, మిన్నంటి పాదంబుతో మీదికిన్ పారగావైచు పట్టునన్, ధరన్ బెట్టు, ముట్టాడినన్ గొట్టు తిట్టుం, త్రిశూలంబునన్ గ్రుమ్ము, లీలన్ వియద్వీధికిన్ యెత్తి నేలంబడజిమ్ము, యూర్చు "లేలెమ్ము లెమ్మంచు" రొమ్మప్పళించున్ వినోద ప్రకారంబునన్ శూరుఁడా శారభస్వామి యట్లంతమం బోక, తానుబ్బి, యుద్దండుఁడై వెండియున్ నాభిరోద్దంత దంష్ట్రానఖాగ్రో జ్జ్వలస్తీక్ష్ణవజ్రంబులన్ చించి చెండాడి రోషంబునన్ మోహమూర్ఛాగతిం జేసి, తద్దేహసింహాసనాసీనుఁడై యుండి, యట్లంతమంబోక, "పాతకా! నీ దురాచార మింకేనియుంమానెదో! మానవో! జెప్పరా భ్రష్ట! యన్నన్ ఆమాట లెల్లన్ చెవుల్ జొచ్చి ప్రయత్నంబునన్ ప్రాణముల్ వచ్చినన్ కన్నులొక్కింత యున్ దేర్చి, ఆదివ్య తేజోమయుంజూచి, చేతుల్ తలంబెట్టుకొంచున్, "శరణ్యంబు దేవా! శరణ్యంబుధీశా! శరణ్యంబు నానాత్మ సంహార రుద్రా! శరణ్యంబు నాపాలి దేవుండవైనట్టి నీ పాద పంకేరుహద్వంద్వమే ప్రొద్దు ముమ్మాటికిన్ దామఁడన్ దయాం బోధి! వే కావవే! ఈశ! శరణ్యంభవా! భావనాతీత! కైరాత కైవర్త కైలాసవాథా! బుధారాధనాధార! మహావీరశూరా! శుభాకార

భీమావతారా! నిరాధార వేదంతసారా! కృపాపారావారధరా! సర్వలోకేశ్వరా! సర్వరక్షాకరా! సర్వసర్వజ్ఞ! సర్వాత్మసర్వే శ్వరా! సర్వసంహారకా! సర్వనిర్వాహకా! సర్వసర్వాంతకా! సచ్చిదానంద తేజోనిధీ! నీ మహత్వంబు వర్ణింప నేనెంతవాడన్ కృపామూర్తివై రొమ్ముపై డిగ్గి రక్షింపు మన్నన్, నంత ప్రసన్నాత్ముఁడై డిగ్గినన్ దేవేశు లత్యంత సంతోషులై పుష్పవర్షంబు వర్షించి, శంఖ భేరీమృదంగాది శబ్దంబులం జేసి, కీర్తింప, నా శారభేశుండు మోదంబునన్ కోటి కందర్ప లావణ్య రూపంబు రాజిల్ల రాణింపుచున్, ముందటన్నిలిచి, "నీకే యభీ ష్టంబురా! వేడు"మన్నన్, నృసింహుండు, దానిట్లనెన్, "నీప్రసాదంబు నాకుం బ్రసాదింపవే! యేనెప్పుడే క్రొవ్వి గర్జించినన్, నెప్పటింబోలె గావించి నన్నేలుమీ, మేలు నాకున్ వరం"బన్న నద్దానవారాతినింజూచి, తచ్ఛారభేశుండు "నీ వల్ల లోకం బులన్, సర్వగీర్వాణులున్ గొల్వ పాలింపుచున్ దివ్యభోగంబులంజెంది, లక్ష్మీ సమేతుండవై, సంతసంబొంది, అజ్ఞానమాయాత్మకంబైన యా బొందికిన్నె ప్పొద్దుగా కుండు, నీ బొందికిం బొమ్మ"టంచున్ వచింపఁగా, నృసింహుండు యోగక్రియన్ శీల పద్మాసనాసీనుఁడై దేశికాగ్రేసరుండైన యా శారభస్వామి పాదారవిందంబులన్ మాన సంబందుపూజించి, శుద్ధాత్ముఁడై, సుస్వరూపంబు చింతించి, బ్రహ్మరంధ్రంబునన్ ముక్తుఁడైనన్ కటాక్షించి, తచ్ఛారభేశుండు దానక్కపాలంబు కంకాళమున్ చర్మమున్ దెచ్చి మాకిచ్చినన్ మేము నాడాదిగా గద్దియన్ యిప్పించి, భూషావళీ మధ్య రత్నంబుగా నీ కపాలంబు గూర్చించి, కంకాళ దండంబుగాచేత బట్టాడితిన్.

ఫలశ్రుతి

"ఓకుమారా! సదాచార! ఈ శారభధ్యాన మత్యంత భక్తిన్ జిత స్వాంతుఁడై మహాభక్తకూటంబులన్ శివారాధనావేళలన్, ప్రతిష్ఠావ ధానబులందున్ పఠింపన్ శాకినీ, ఢాకినీ, కామినీ, మోహినీ, భూత, భేతాళ, కూశ్మాండ, బాల గ్రహంబుల్ బ్రహ్మ రక్షోగణోప్రేతసంఘంబుభీతిల్లి

దిగ్భ్రాంతినిం బొంది భగ్నంబులై, పారు దూరదేశం బులన్ ముక్తమై రాజరోగ జరోన్మాద కుష్ఠ్యాది రోగంబులన్ త్యక్తమై క్రూర, శార్దూల, భల్లూక కోలవృక వ్యాళనక్రాది సత్వంబులన్ బాసిపో, పాశబద్ధంబులన్ విడుదల చేకూడు, కల్యాణ సంతాన సౌభాగ్య సంపత్సమృద్ధుల్, శివజ్ఞాన వైరాగ్యసంజాత శ్రేయసానందముల్ ప్రాపించు"నంచున్ శారకా రాతికిన్ పురారాతి వివరించగా, "ఓ శరభసాళువస్వామి! మీతత్త్వమేవింటి, ధన్యుండనైతిన్, విశ్వవిశ్వేశ్వరా! భద్రచింతామణీ! చంద్రచూడామణీ! మహాదేవదేవా! నమస్తే! నమస్తే! నమస్తే నమః

లేఖకుడు, లేఖనకాలం:

సర్వధారి నామసంవత్సర భాద్రపద శుద్ధ సప్తమి మంగళవారం పుదిచేరిలో మాజేటి సర్వేశలింగం వ్రాసెను.

****

BOOK REVIEWS

THE JOURNAL OF ORIENTAL RESEARCH, MADRAS - Vols. LXVIII-LXX, 1977-2000, eds., Dr. V. Kameswari et al., Dr. S.S. Janaki Commemoration Volume, The Kuppuswami Sastri Research Institute, Madras-600 004, Price Rs. 250/- (India), Foreign $ 30, L 25, Pages VII I+ 372.

It is highly satisfying to note that the Journal of Oriental Research, Madras (JORM) started by Mahamahopadhyaya Prof. S. Kuppuswami Sastri (1880-1943) during his life time in 1927 as a quarterly Journal, has successfully completed more than 70 years of its fruiiful existence in the field of Indology.

In fact, the Kuppuswami Sastri Research Institute (KSRI) was establisehd in 1944-45, after the demise of Prof. Sastri and in the memory of his great contribution towards Indology, who inspired many young and enthusiastic scholars. Outstanding among them is Dr. V. Raghavan (1908-1979), the doyen of Indology of international repute, who carried on the ideals and tasks of his teacher with great devotion. He brought out several volumes of JORM, many outstanding publications and developed the KSR Institute.

Strikingly enough that exactly after the two years of the increption of JORM (1927), Dr. S.S. Janaki was born on 15th July 1929 at Satyamangalam in Coimbatore District, Taminadu, who later served the institute from 1972 to 1999 till her last breath in various capacites as Curator, Director, Adviser and Research Supervisor and above all as a friend, philosopher and guide in the dynamic development of the

Institute. It is no exaggeration to say that the KSR Institute's history for over 25 years is intertwined and mingled with the laborious academic pursuits and administrative skills of Late Dr. S.S. Janaki, in whose admiration the present volume of JORM is broughtout as Dr. S.S. Janaki Commemoration Volume.

It is quite befitting that the Journal brought out in the memory of Dr. S.S. Janaki (1929-1999) aptly reflects her rich variety of inte- rests. Dr. K.Kunjunni Raja, has rightly pointed out in his Foreword, lamenting over the sad demise of Dr. S.S. Janaki recollected his thoughts that how a Felicitation Volume planned before was turned into a Commemoration Volume and finally consoled himself that this volume stands as "a fitting homage to a fine scholar".

This Volume contains twenty research papers written by reputed scholars of India and abroad. Two papers are in Sanskrit and the rest of them are in English. These papers may be classfied into six subjects which are akin to the heart of Dr. S.S. Janaki. a) Religion-5 papers, b) Philosophy-5 papers, c) Alamkara Sastra-5 papers, d) Grammar-2 papers, e) History of Literature-1 paper, f) Yoga-1 paper, g) Others-1 paper. At the end of the Journal Synopses of eleven M.Phil dissertations under the guidence of Dr. S.S. Janaki are furnished.

Pandit N.R. Bhatt's paper on "Living Religions of India - Sources" is really thought provoking and highly absorbing in its exposition. Calling the present day religion as Vedic

Religion (p-1) Pandit Bhatt says that "the essence of religion consists of worship. This is the most important subject matter of the Agamas (p-18). He further says that "in the religious history of India, no religion has had such a long and continuous tradition as Saivism (p-2) "the Saiva Agamas are four fold. a) Kapala, b) Kalamukha, c) Pasupata and d) Saiva. The last one is of two kinds. Kasmira Saiva and Siddhanta Saiva. Kashmira Saivism is mainly followed in North India. Siddhanta Saivism is in vogue in South India only (p-5).

Richard H. Davis in his paper "Sadyojyoti's Tattvatraya nirnaya" rightly observes that "one of the fields in which Dr. S.S. Janaki made important scholarly contributions during her distinguished career was that of Saiva Siddhanta ritual and philosophy. Much of her work fo- cussed upon the great 12th centuary Siddhantin Aghorasiva and his *magmum opus* the *Kriyakramadyotika,* an authoritative guide to Saiva ritual practice" (p.191ff).

Pt. N.R. Bhatt says "Early commentators on Saivaagam as such as Sadyojyoti, Srikantha, Narayanakantha and Ramakantha were living in Kashmir. This itself is a proof that Saiva Agamas were everywhere in India" (p.11 ff).

Another paper on "Aghora Sivacarya : Author of the Pararthanityapujavidhi ?" by Ginni Ishimatsu (p. 231 ff) concludes that the work in question is not by Aghora Siva who has been attributed as the author of twenty works.

Among philosophical papers, Visvagunadarsacampu on some schools of philosophy by E.R. Rama Bai (p-103 ff), Amarananda: An Unknown Advaitin by T.V. Vasudeva (p-225 ff), Some salient features of Nyayavivarana of Madhva by A.R. Panduranga Rao (p-247 ff) are noteworthy.

Regarding Alamkara Sastra "A Contradiction Made by Anandavardhana - Is a long confused issue in the Dhvanyaloka solved ?" by Katsuhiko Kamimura (p-53 ff), "Treatment of Samalankara" by Dr. V. Kameswari (p-183 ff), "Vyayoga-Features From Dramaturgical And Alankara Treatises" by K. Srinivasan (p-289 ff), " In Search of History of Slesa" by Yigal Bronner (p-315 ff), throws new light on the subject matter which inculcates further studies. Dr.K. Balasubramanian's article "Authorities Cited In The Hathasanketacandrika of Sundaradeva" (p-207 ff) is a careful research work giving a lot of information .

Every Sanskritist is indebted for the team work done by Dr.V. Kameswari and her colleagues in bringing out this memorable comme- moration volume with meticulous care.

-- Dr. M. Prabhakara Rao

VISVAKARMA VĀSTUVIDYĀ RAHASYAMULU **(In Telugu)** By Sri Gorasa Virabhadracharyulu, Ed.Gorasa Virabrahmacharulu, Co-writer Chi. Gorasa Virabrahmacharulu Pub. Gayatri Jyothisha Vijnana Samstha, Mytri Puram, Karman Ghat, Hyderabad- 500070 Phone: 4077254, 2000, pp. xiv+281+34+8, First Edition, Price Rs.145/-

In the book under review the author Sri Gorasa Virabhadracharyulu has covered 175 aspects of Vāstu Śāstra. Suitable diagrams were provided for clear understanding of the subject. Innumerable appro- priate Sanskrit verses were quoted from the classical works on vastu viz., Nārada Saṃhita, Manuṣyālaya Chandrika, Mayamataṃ, Lallā- Cārya Mārtāṇḍaṃ, Viśvakarma Prakāśika, and many more projecting the genuineness.

Sri Gorasa has clearly explained the *Diksādhana* which is very important to correctly assertain the eight directions before starting construction of a building, very important aspects of Vāstu on pp.229. Definitions of houses , Vāstu Dōṣās, Trees and plants at the housing sites and its effects. The magnetic field and its relation to the Vāstu were widely covered. The author has given a ready reckoner for *pada* calculation in an elaborate 33 pages appendix.

In the book the author covered use of Vāstu , four folds of Vāstu , Vāstu Puruṣa, Sun and its relationship its effect on the earth, Vīdhi Sūla (means a house/building exactly opposite to a Street) its relation with Science, Bones etc., in the sites, Śaṅku Sthāpana, and many more aspects in

rational and scientifically in easy understanding language for even a layman. The book is valuable store-house of information on Vāstu Śāstra.

-- V.RAGHAVENDRA RAO

ŚATADŪṢAṆĪ OF VEDĀNTADEŚIKA with NṚSIMHARĀJĪYA ṬĪKĀ of Nṛsimharāja, vol. I, ed. by Mysore T.K. Srinivasa Tatacarya, Sri Ahobila Mutt Sanskrit College,Madhurantakam, Kanchipuram - 603 306 (Tamilnadu). First edition. April, 2001, Price. not mentioned, Pages. VIII+245.

श्री भगवान् बादरायणो वेदान्तशास्त्रं वेदान्तवेद्यं च ब्रह्म श्रुत्यैक समधिगम्यमिति शास्त्रयोनित्वात् इति सूत्रेण व्यवस्थापयामास। अतो वेदान्तवेद्ये वेदस्यैव प्रामाण्यमिति फलितोऽर्थः। परं केचन भेदश्रुतिवाक्यैकावलम्बिनः अन्ये पुनः अभेदवाक्यैकावलम्बिनः। उभावप्यिमौ स्वपरित्यक्तवाक्यानां गौणार्थावलम्बनेन नयनं कुर्वन्ति। विशिष्टाद्वैतिनस्तु भेदाभेदवाक्यानां सर्वेषां मुख्यार्थमेव मन्वानाः शरीरशरीरिभावबोधक घटकवाक्यसाहाय्येन नयनं कुर्वन्ति । एतेन च सर्वश्रुत्यैकमत्यं सर्वश्रुति प्रामाण्यं सूत्रकृतां सम्मतिश्च संरक्षितं भवति। यथोक्तम् अंशाधिकरणसारावल्यां - भेदाभेदश्रुतीनां घटकनिगमतश्शात्रवञ्च व्यपोढम्। इति।

एतच्च शास्त्रमनादिसिद्धं श्रीभगन्नाथमुनिप्रवृत्तं भगवद्रामानुजमुनिभिः संरक्षितं चेतिअद्रव्यसरतत्वमुक्ताकलापपद्यतोऽवगच्छामः यथा-

नाथोपज्ञप्रवृत्तं बहुभिरुपचितं यामुनेयप्रबन्धैः
त्रातं सम्यक् यतीन्द्रैरिदमखिलतमः कर्शनं दर्शनं नः इति।

एवमनादिसिद्धस्य शास्त्रस्य परैरुद्भावितानां दोषाणां समाधिः तत्पक्षदूरीकरणञ्च प्राप्तावसरम्। लोके परपक्षनिरसनपूर्वकस्वपक्षस्थापनमेव खलु दृश्यते। अतश्शास्त्रेऽस्मिन् वात्स्यवरदगुरु-नारायणार्य-सुदर्शनार्य-वादिहम्साम्बुवाह-वेदान्तदेशिकप्रभृतिभिः बहुधा बहुभिः ग्रन्थरत्नैः परपक्षदूरीकरणं स्वपक्षस्थापनञ्च कृतं दृश्यते।

एषु अन्यतमा:काव्य-नाटक-स्तोत्र-न्याय-मीमांसा-वेदान्तादिबहुविषयक शताधिकग्रन्थनिर्माणेन सुप्रसिद्धवैभवा: श्रीमद्वेदान्तदेशिका इति सुविदितमेव।

एतेषां ग्रन्थेषु शतदूषणी अन्यतमा अतिगम्भीरा प्रौढशैलीविभूषिता च।अत: अवगमनाक्षमाया: व्याख्या हि प्राप्तावसरा।तस्यास्तिस्रो व्याख्यास्सन्तीति निर्दिष्टं सम्पादकै:।

तत्र श्रीमहाचार्यकर्तृकचण्डमारुतस्य अन्यग्रन्थपरिशीलनात्मकत्वात् प्रौढत्वात् तर्ककर्कशत्वात् अवगहनाक्षमत्वाच्च तच्छिष्यश्रीनृसिह्मराजविरचितस्य व्याख्यानस्य मुद्रणं कृतं भवत्यधुना।अस्य ग्रन्थस्य प्रथमप्रकाशनमिदमेव।शैली अतिसरला भवति। सामान्यज्ञानवतामपि अवगमनक्षमं भवति।तत्वमुक्ताकलापव्याख्याया: सर्वार्थ सिद्धे:आनन्ददायिन्यभिख्या एतत्ग्रन्थकर्तृविरचितैव।मुद्रणं सुष्टु कृतं भवति।तत्र तत्र अक्षरदोषा: दृश्यन्ते। अनन्तरप्रकाशनेषु दोषा: दूरीकृता भवेयु:।सम्पादकस्य परिश्रम: सफल:।।

--डा. टि.यस्. आर्. नारायणन्

****

OUR CONTRIBUTORS

Prof. Dr. G.C. Nayak	Formerly Vice-Chancellor Sri Jagannath Sanskrit Visvavidyalaya, Puri, Presently, U.G.C. Emeritus Fellow, Dept. of Philosophy & Religion, Banaras Hindu University, Varanasi - 221 005.
Dr. Shankar Goyal	Assistant Professor, Dept. of History, Jai Narayan Vyas University, Jodhpur, Rajasthan.
Dr. Aparna Chattopadhyay	Formerly Reader in History 7, Saket Nagar Colony, Banaras Hindu University, Varanasi - 221 005.
Dr. T. Vasudevan	Lecturer, Dept. of Sahitya Sri Sankaracarya University of Sanskrit, Kalady, Kerala - 683 574.
Dr. Ramesh S. Beta	107, Sarvodaya Nagar - III Behind Ranna Park Ahmedabad - 380 061.
Prof. M.V. Rama Sarma	Formerly Professor of English & Vice - Chancellor, S.V. University Padma Nilayam, 18/96, K. T. Road Tirupati - 517 507

Dr. Vaijayanti Shete — Department of Art History & Aesthetics
Faculty of FineArts
Baroda.

Prof. V. Venkataramana Reddy — Incharge Director
Oriental Research Institute,
Sri Venkateswara University,
Tirupati - 517 502

Dr. M. Varadarajan — Asst. Professor, Department of Tamil
Sri Venkateswara University College,
Tirupati - 517 502

Dr. C. Umakantham — Associate Professor
Dept. of Philosophy
Sri Venkateswara University College
Tirupati - 517 502

Prof. S. S. Ramachandra Murty — Formerly Prof & Head
Dept. of Ancient IndianHistory
Culture & Archeology,
Sri Venkateswara University,
Tirupati - 517 502

Dr. N. Krishna Reddy — Assistant Professor
Dept. of Ancient Indian
History Culture & Archeology,
Sri Venkateswara University,
Tirupati - 517 502.

Dr. C. Govinda Rajua Associate Professor of Telugu
Oriental Research Institute
S.V. University, Tirupati - 517 501.

Sri. G. Veerabhadracharyulu Head of the Dept. of Jyotisha,
P.S. Telugu University,
Nampally, Hyderabad-500 004

Dr. M. Prabhakara Rao Research Asst. in Telugu
Oriental Research Institute
S.V. University, Tirupati.

Dr. T.S.R. Narayanan Research Asst. in Sanskrit
Oriental Research Institute
S.V. University, Tirupati.

****

ISSN 0081 - 3907

SRI VENKATESWARA UNIVERSITY ORIENTAL JOURNAL

The Sri Venkateswara Oriental Research Institute was established in 1939 by Tirumala Tirupati Devasthanams and handed over to the Sri Venkateswara University in 1956. It publishes the half-yearly periodical, which is an official organ of the Institute entitled Sri Venkateswara Univer- sity Oriental Journal (S.V.U.O.J.) with original research papers on language and literature of Sanskrit and Telugu, Linguistics, Indian Philosophy and Religion, Ancient Indian History, Fine Arts, and Ancient Indian Science. Learned papers written mainly in English and partly in Sanskrit and Telugu are received from eminent scholars for publication in the Journal.

The contributors are requested to follow the guidelines while sending their learned papers to the S.V.U.O.Journal for publication.

a) The papers sent for publication may not exceed 12 typed pages with double space and wide margins.

b) Standard system of transliteration into Roman Script with diacritical marks should be incorporated while reproducing the original Sanskrit text and in other Indian languages.

c) Every research paper should invariably carry at the end of the article proper textual references in the form of Notes and References.

d) Besides the Notes and References, a Bibliography of relevant Sanskrit texts and Studies consulted should be furnished at the end of the article. This Bibliography will become a reference tool

to the research students working in that particular branch of knowledge and help them for further studies.

e) Scholars sending their articles on Epigraphical studies should take more care while writing the corpus of the text in legible handwriting or neatly typed in Roman Script or Devanagari characters.

f) Contributors are requested to retain one copy of the article with them as the manuscript submitted cannot be returned.

g) Twentyfive off-prints of the published article and one copy of the Journal will be sent to the authors free of cost.

h) The Editorial Board of the Journal has every right for making minor alterations or changes in view of the uniformity of the Journal. In case of any major changes the authors are communicated accordingly. However, the decision of the Editorial Board is final.

i) The S.V.U.Oriental Journal also contains Book Reviews on Indology. Authors and publishers are requested to send two copies of their books for getting reviewed in the Oriental Journal.

For Further Details please write to:

The Incharge - Director

Oriental Research Institute

Sri Venkateswara University

TIRUPATI - 517 502 (A.P.)

FORM IV

(See Rule 8)

1. Place of Publication	Oriental Research Institute Sri Venkateswara University, Tirupati - 517 502, A.P. (India)
2. Periodicity of its Publication	Halfyearly
3. Printer's Name Nationality Address	R. Premalatha Indian Sai Sree Offset Printers 136, Prakasam Road Tirupati - 517 501, Ph. 25841
4. Publisher's Name Nationality Address	Prof. V. Venkataramana Reddy Indian Incharge Director Oriental Research Institute Sri Venkateswara University Tirupati - 517 502
5. Editor's Name Nationality Address	Prof. V. Venkataramana Reddy Indian Incharge Director Oriental Research Institute Sri Venkateswara University Tirupati - 517 502
6. Name & Address of Individual who owns the periodical	Sri Venkateswara University Tirupati - 517 502

I, V. Venkataramana Reddy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

TIRUPATI - 517 502 (Sd) V. Venkataramana Reddy
31-12-2001 **Publisher**

****